# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 117 | హైదరాబాద్ | శనివారం 25-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని భారత డాక్టర్లు

## నేటి భారతం

- మిమ్మల్ని ఓట్లేసి ఎన్నుకుంటాం..ఎందుకో తెలుసా..?
- మమ్మల్ని కన్న బిడ్డల్లా పరిపాలిస్తారని మా బాగోగులు చూసుకుంటారని..
- ఇంతటి గురుతుర బాధ్యత మీకే ఎందుకు కట్టబెడుతున్నాము తెలుసా..?
- ఎందుకంటే మీరు మేధావులు కాబట్టి.. మాకంటే లోకజ్ఞానం మీకు ఎక్కువగా ఉంటుంది కాబట్టి...
- సరైన సమయానికి మమ్మల్ని మా కుటుంబాలని మీరు కాపాడుతారని ధైర్యంతో...
- కానీ అయ్యా మేము ఓట్లు వేసి గెలిపించిన రాజకీయ నాయకుల్లారా..
- మీరు ఏమి చేస్తున్నారో తెలుసా..? మమ్మల్ని రక్షించడం కాదు అతి క్రూరాతి క్రూరంగా భక్షిస్తున్నారు..
- ఇందుకేనా మేము మీకు ఓట్లేసి గెలిపించుకుంది..
- ఇందుకేనా మేము కట్టే పన్నులతో మీకు జీతభత్యాలు చెల్లిస్తూ ఉన్నది..
- మీరేమో విలాసాల్లో తేలిపోతూ ఉన్నారు..
- మేము ప్రతి క్షణం విచారంతో సహజీవనం చేస్తున్నాం..
- అధికారంలో ఉన్న మీరు అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేస్తున్నారు..
- ఇదేమి పద్ధతి స్వామి.. ఇలాగే పరిస్థితులు కొనసాగితే..మీరు ప్రజాగ్రహానికి గురికాక తప్పదు..
- మేము మౌనంగా భరిస్తున్నామని మీకు తెలియడం లేదు..
- ఒక్కసారి తిరగబడ్డామంటే మా ఆగ్రహ జ్వాలల్లో మీరు మాడి మసైపోతారు జాగ్రత్త..

– బోయినపల్లి రమణా రావు,
సీనియర్ జర్నలిస్ట్..




## జూబ్లీహిల్స్ అసెంబ్లీ
# ఉప ఎన్నికలు..

### బరిలో 58 మంది అభ్యర్థులు

- నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్
- 58 మంది పోటీ పడుతున్నట్లు తెలిపిన రిటర్నింగ్ అధికారి
- నామినేషన్లు ఉపసంహరించుకున్న 23 మంది

11లో

## కర్నూలు..
# బస్సు ప్రమాదం

మృతదేహాలకు ప్రమాదస్థలి వద్దే డీఎన్ఏ, పోస్టుమార్టం టెస్టులు

11లో





11లో

## రేవంత్ రెడ్డిని తన పెళ్లికి ఆహ్వానించిన నారా రోహిత్

- నటి శిరీష లేళ్లతో అక్టోబర్ 30న నారా రోహిత్ వివాహం
- హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు ఘనంగా పెళ్లి వేడుకలు
- 'ప్రతినిధి-2' సినిమా సెట్స్‌లో ఇరువురి మధ్య చిగురించిన ప్రేమ

## ఇంకెంతమంది అమాయకుల..
# ప్రాణాలు తీస్తారు..?

కన్నవారిని కలుసుకోవాలనో.. వేడుకలకు హాజరవ్వాలనో.. దివ్యమైన పుణ్యక్షేత్రాలను దర్శించుకుని పునీతం అవ్వాలనో ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు.. రేపు తెల్లారి తాము అనుభవించబోయే ఆనంద క్షణాలను నెమరు వేసుకుంటూ బస్సులో సాగిలపడతారు.. కానీ తమ ప్రయాణం ముగియకుండానే మధ్యలోనే ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. ఇది ఇప్పుడు కొత్తగా జరుగుతున్నది కాదు ఎన్నో సందర్భాల్లో చూసాం బస్సులు ప్రమాదాలకు గురై చనిపోతున్న సంఘటనలు అనేక అనేకం చూస్తూనే ఉన్నాం.. దీనికి కారణం ఎవరు..? అధిక లాభాలను ఆశించే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం.. వీరికి అడ్డగోలుగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు.. ఆ అధికారులకు అభయమిస్తున్న రాజకీయ నాయకులు ప్రభుత్వం పెద్దలు.. వీరందరి పాపాలే ఈరోజు అమాయకుల ప్రాణాలను హరించి వేస్తున్నాయి.. భారత శక్తి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంది.. ప్రైవేట్ ట్రావెల్స్ దుర్మార్గాలను అధికారుల అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది.. కానీ ప్రయోజనం కనిపించడం లేదు.. ఈ తీరు మారకపోతే భవిష్యత్తులో కర్నూలు లాంటి దుర్ఘటనలు మరిన్ని జరిగే ప్రమాదం ఉంది..

12లో



## నమ్మలేకపోతున్నాను

అబుదాబిలో హిందూ ఆలయాన్ని చూసి ముగ్ధుడైన సీఎం చంద్రబాబు

- కర్నూలు జిల్లాలో వోల్వో బస్సుకు మంటలు.. 20 మంది మృతి
- ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ప్రధాని పరిహారం

11లో





## కర్నూలు బస్సు ప్రమాదంపై
# ప్రధాని మోదీ విచారం..


- కర్నూలు జిల్లాలో వోల్వో బస్సుకు మంటలు.. 20 మంది మృతి
- ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ప్రధాని పరిహారం

11లో

## ప్రజలు కోరుకుంటే
# కొత్త పార్టీ పెడతా..

- 25 నుంచి 'జాగృతి జనం బాట' యాత్రకు శ్రీకారం
- నాలుగు నెలల పాటు 33 జిల్లాల్లో పర్యటించనున్నట్లు వెల్లడి
- గ్రూప్-1 నియామకాలపై సుప్రీంకోర్టుకు లేఖ
- వీవోఏల వేతనాలు రూ.26 వేలకు పెంచాలని డిమాండ్
- వారి కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా సిద్ధమన్న కవిత

11లో



# సంపాదకీయం

## వెల్‌కం బ్యాక్ ఇండియా.. మోదీ కొత్త వ్యూహం!

అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన ట్రంప్.. తన 2.0 పాలనలో హామీల అమలుకు ప్రపంచ దేశాలతోపాటు ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లినవారిని ఇబ్బందులు పెడుతున్నారు. మొదట అక్రమంగా వెళ్లినవారిని గుర్తించి పంపించారు. ఇప్పుడు హెచ్?1బీ వీసాపై ఉంటున్నవారిపై అధిక ఫీజుల భారం మోపుతున్నారు. కొత్త హెచ్?1బీ వీసాల జారీపై ఆంక్షలు విధించారు. అమెరికా కంపెనీలు ఉద్యోగాల్లో అమెరికన్లకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని హుకూం జారీ చేశారు. యూనివర్సిటీల నిధుల్లో కోత విధించారు. వీటి ప్రభావం ఎక్కువగా భారత్, చైనాపై పడుతోంది. భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత విద్యా వ్యవస్థపై ట్రంప్ పరిపాలన ఆంక్షలు విధించడం భారతీయ పరిశోధకులు, విద్యావేత్తలకు కొత్త అవకాశాలు తెలిపింది. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో స్థిరపడిన భారత మూలాల నిపుణులను దేశానికి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తోంది. ఇది దేశీయ ఆవిష్కరణలను బలపరచడానికి ఒక వ్యూహాత్మక చర్యగా కనిపిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ పరిపాలన 'కాంపాక్ట్ ఫర్ అకాడమిక్ ఎక్సెలెన్స్' అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది యూనివర్సిటీలకు ఫెడరల్ నిధులను ఆధారాలుగా మారుస్తుంది. విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితులు, జాతి లేదా లింగ ఆధారిత చేరికలపై నిషేధాలు, ఫీజు ఆక్షేపణలు వంటి షరతులు విధించబడుతున్నాయి. హార్వర్డ్ వంటి ప్రముఖ సంస్థలకు బిలియన్ల డాలర్ల గ్రాంట్లు ఆపేశారు, ఇది విద్యా స్వాతంత్ర్యానికి ఆటంకం కలిగిస్తోందని విమర్శకులు అంటున్నారు. ఈ మార్పులు భారతీయ నిపుణులకు ఉద్యోగ అవకాశాలను తగ్గించాయి. దీంతో భారత్ వారిని తిరిగి తీసుకురావడానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ కొత్త పథకం విదేశాల్లో విజయవంతమైన భారతీయ మూలాల 'స్టార్ ఫ్యాకల్టీ'ని లక్ష్యంగా చేసుకుంది. వారు దేశంలో నిర్దిష్ట కాలం పరిశోధన చేసి, ఐఐటీలు, డీఎస్‌టీ, డీబీటీ కింది ల్యాబ్‌లలో పూర్తి స్థిరపడేలా ప్రోత్సహిస్తుంది. ఈ ప్రణాళిక క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత అమలు అవుతుంది. ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం ఈ ప్రక్రియకు నాయకత్వం వహిస్తోంది. ఉన్నత విద్యా శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ నిపుణులతో సమావేశాలు జరుగుతున్నాయి. ఐఐటీ డైరెక్టర్లు చర్చల్లో పాల్గొన్నారు. ప్రారంభంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్)లో 12?14 ముఖ్య రంగాలపై దృష్టి పెట్టనున్నారు. జాతీయ అభివృద్ధికి కీలకమైన ఈ రంగాలు ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఎంపిక చేయబడ్డాయి. ఈ పథకం భారత్‌ను ప్రపంచ ప్రతిభా ఆకర్షణలో ముందు నిలుపుతుంది. విదేశాల్లో ఉన్న నిపుణులను తిరిగి తీసుకురావడం ద్వారా పరిశోధనా సామర్థ్యాన్ని పెంచి, సహకారాలను బలోపేతం చేస్తుంది. దీర్ఘకాలిక బంధాలు ఏర్పడటం ద్వారా దేశీయ విద్యా వ్యవస్థకు గ్లోబల్ మాన్యం పెరుగుతుంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ మాజీ డైరెక్టర్ చింతన్ వైష్ణవ్ ప్రకారం, 'భావోద్వేగ సాన్నిహిత్యం, సులభమైన అమలు' ద్వారా ప్రతిభలను ఆకర్షించవచ్చు. ప్రభుత్వం నుంచి లేదా విద్యా శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇది అనిశ్చితిని పెంచుతోంది. ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులకు వీసా నిబంధనలను కఠినతరం చేస్తోంది. దీని ప్రకారం, విద్యార్థులు 4 సంవత్సరాలకు మించి అమెరికాలో ఉండటానికి వీలుండదు. ఈ ప్రతిపాదన భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది. భారత ప్రభుత్వం కెనడా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలతో కలిసి భారతీయ విద్యార్థులకు అనుకూలమైన విధానాలను రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే మోదీ జపాన్ పర్యటనలో ఇండియా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కూడా జరిగింది. ఇది జపాన్ అభివృద్ధికి కూడా తొడ్పడనుంది. ఐదేళ్లలో 50 వేల మంది నైపుణ్యం కలిగిన అర్ధనైపుణ్య కార్మికులను భారతదేశం నుంచి జపాన్‌కు పంపాలని నిర్ణయించారు. దీని ద్వారా జపాన్ ఎదుర్కొంటున్న కార్మికుల కొరత సమస్యను పరిష్కరించడానికి భారత్ సహాయపడుతుంది. అలాగే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను తగ్గించడానికి దేశీయ విద్యా సంస్థలలో నాణ్యత, పరిశోధనలను మెరుగుపరచడంపై ఇండియా దృష్టి సారించింది. వీసా విధానాలపై అమెరికా ప్రభుత్వంతో దౌత్య స్థాయిలో చర్చలు జరపడానికి ఇప్పటికీ భారత్ సిద్ధంగా ఉం భారత్‌లో ప్రొఫెసర్ వేతనాలు (సుమారు 38 వేల డాలర్లు) అమెరికా (1.3?2 లక్షల డాలర్లు)తో పోలిస్తే తక్కువగా ఉండటం, బ్యూరోక్రటిక్ అడ్డంకులు, పరిమిత నిధులు, దీర్ఘకాలిక కాంట్రాక్టుల లోపం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించకపోతే, పథకం పరిమిత ప్రభావానికి మాత్రమే పరిమితమవుతుంది. ఈ ప్రణాళిక భారత్‌లో విద్యా?పరిశోధనా రంగానికి ఒక కీలక మలుపు. కానీ అమలు బలోపేతంపై ఆధారపడి ఉంటుంది. గ్లోబల్ పోటీలో భారత్ ముందుండాలంటే, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ఆల్ ఈజ్ వెల్ కాదా
## పవన్ వర్సెస్ రఘురామ...

భీమవరం, అక్టోబర్ 24 (భారత శక్తి)

కూటమి లో అంతా బాగానే ఉన్నట్టు అటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేడర్‌కు సర్ది చెబుతూనే ఉంటారు. కానీ ఎప్పటికప్పుడు వాళ్లలో ఉన్న బేధాభిప్రాయాలు చాలా అంశాల్లో బయటపడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే అధికారి అంశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది అనడంలో అనుమానమే లేకుండా పోయింది. భీమవరం డీఎస్పీ జయసూర్యపై చాలాకాలంగా ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా పేకాట, జూదం లాంటి వాటిని ప్రోత్సహించడంతోపాటు ఎవర్నీ లెక్క చేయడం లేదనేది ఆయనపై ఉన్న ఆరోపణ. దానితో ఆయన్ను గతంలో ట్రాన్స్ఫర్ చేసినా మళ్ళీ భీమవరానికి పోస్టింగ్ తెచ్చుకోవడం స్థానిక ఎమ్మెల్యే (జనసేన ) తన అభిప్రాయానికి కూడా ఈ ఇష్యూలో విలువ లేదనడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా ఈ అంశంలో కలుగజేసుకున్నారు. డీజేపీని దీనిపై సమాచారం కోరడంతో వెంటనే రియాక్ట్ అయిన సీఎం, హోంమంత్రి, డీజీపీ సదరు అధికారిపై చర్యలు తీసుకున్నారు. హోంమంత్రి అనిత దీనిపై మాట్లాడుతూ కూటమిలో అంతా బానే ఉందని పవన్ ఆ అధికారిపై స్పందించక ముందే తమ వద్ద సమాచారం ఉందని అందుకే వెంటనే యాక్షన్ తీసుకున్నమని సర్ది చెప్పుకొచ్చారు. అయితే ముందుగానే జయసూర్య వ్యవహారంపై సమాచారం హోంశాఖ వద్ద ఉంటే ఇన్నాళ్లు తనకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఇక లేటెస్ట్‌గా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు మాట్లాడుతూ ఆ అధికారి చాలా మంచివాడు అని తనపై పవన్ కళ్యాణ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని అనడం తీవ్ర సంచలనం సృష్టించింది. అంటే స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)పవన్‌కు తప్పు సమాచారం ఇచ్చారని ఆయన అభిప్రాయమా అన్న విషయం చెప్పనే లేదు. ఒకవేళ జయసూర్య అంత మంచి అధికారి అయితే కూటమి ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకుంది అనే దానికీ ఆయన క్లారిటీ ఇవ్వలేదు. పైగా కొన్ని రకాల పేకాటకు అనుమతి ఉందంటూ ఆయన చెప్పుకు వచ్చారు. ఇప్పుడు అంతా "ఓశ్రీశ్రీ తిబ చివశ్రీశ్రీ" అంటూ చెప్పుకొస్తున్న కూటమి అధినేతల మధ్య రఘు రామ కృష్ణ రాజు మాటలు పెద్ద గందరగోళాన్నే సృష్టించాయి. ఏపీ రాజకీయాల్ని గమనిస్తే ఒక్క విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతోందని విశ్లేషకులు అంటారు. అదే 'పవన్ కళ్యాణ్‌కు కోపం వచ్చే ఏ పనీ చంద్రబాబు, లోకేష్ చేయడం లేదు ". పవన్ చెప్పిన ప్రాంతంలో వెంటనే రోడ్లు పడుతున్నాయి. పవన్'లులు'పై విమర్శలు చేస్తే వెంటనే చంద్రబాబు కూడా వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి కందుకూరు బాధితులకు అంతటి ఉదార నష్ట పరిహారం ప్రకటన వెనుక కూడా పవన్ కి ఆ అంశంలో కోపం రాకూడదనే ఆలోచన అనే వాదన ఉంది. పవన్‌కి కోపం వస్తే బీజేపీ అధిష్టానానికి కోపం వచ్చినట్టే అని ప్రస్తుతం టీడీపీ భావిస్తోంది అనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. అదే టీడీపీ చర్యల్లో స్పష్టంగా కనపడుతోంది. కూటమిలోని కింది స్థాయి నేతల్లో ఇది కనపడడం లేదు. తమను లెక్కల్లోకి తీసుకోవడం లేదని టీడీపీ నేతలపై జనసేన ఎమ్మెల్యే లు, ఇతర నేతలు పదే పదే ఆరోపించినా పవన్ వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి పవన్‌కు అర్థం కావడంతో ఆయనే కొన్ని అంశాలపై సీరియస్ కావడం మొదలు పెట్టారు. ఇది టీడీపీ అధి నాయకత్వాన్ని కాస్త ఆలోచనలో పడేసింది. ఇలాంటి పరిస్థితిల్లో ఒక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై పవన్ విమర్శలు చేయడం వెంటనే ప్రభుత్వం స్పందించి అతనిపై చర్యలు తీసుకోవడం వరకూ బాగానే ఉన్నా ఇప్పుడు అదే అధికారికి అధికార టీడీపీ ఎమ్మెల్యే అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు మద్దతుగా మాట్లాడడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది. దీనితో చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్, అనిత లాంటి వాళ్ళు చెబుతున్నట్టు నిజంగా కూటమిలో అంతా "అల్ ఈజ్ వెల్ " అనే మాట నిజమేనా అన్న కొత్త చర్చ ఏపీ ప్రజల్లో మొదలైంది. అయితే డిప్యూటీ స్పీకర్, ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాత్రం అదే డీఎస్పీకి క్లీన్ చిట్ ఇవ్వడం ఇప్పుడు కూటమి పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. డీఎస్పీ జయసూర్యకు మంచి ట్రాక్ రికార్డు ఉందని రఘురామ కృష్ణరాజు కితాబిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాల్లో జూదంపై పోలీసులు పట్టిష్టమైన నిఘా పెట్టారని అన్నారు. అందుకే డీఎస్పీపై ఆరోపణలు కొందరు పనిగట్టుకుని చేస్తున్నారని రఘురామ కృష్ణరాజు అభిప్రాయపడ్డారు. తన నియోజకవర్గమైన ఉండిలో ఎలాంటి జూదం జరగడం లేదని, పేకాట శిబిరాలు నడవడం లేదని స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డీఎస్పీపై నివేదిక కోరితే డిప్యూటీ స్పీకర్ మాత్రం క్లిన్ చిట్ ఇవ్వడం హాట్ హాట్ గా మారింది నిజానికి గోదావరి జిల్లాల్లో పేకాట అనేది సాధారణమని, కోడిపందేలు ఎలాగో పేకాట కూడా అలాగే ఆడుకుంటారని, అది జూదం కాదని కొందరు టీడీపీ నేతలు అంటున్నారు. కానీ డీఎస్పీ జయసూర్య మాత్రం జూదగృహాలను ప్రోత్సహిస్తున్నారని పవన్ కళ్యాణ్ కు సమాచారం ఇచ్చిందెవరన్న దానిపై టీడీపీ నాయకత్వం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. భీమవరం ఎమ్మెల్యే జనసేనకు చెందిన వారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో డీఎస్పీ వ్యవహారంలో పవన్ కళ్యాణ్ అలా ఎందుకు స్పందిచాల్సి వచ్చింది? వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎందుకు రియాక్ట్ కావాల్సి వచ్చిందన్న దానిపై మాత్రం క్లారిటీ లేదు. మొత్తం మీద ఏదో జరుగుతుందన్న అనుమానం మాత్రం టీడీపీ అగ్రనాయకత్వంలో బయలుదేరింది. ఎస్పీ ఇప్పటికే డీఎస్పీ జయసూర్యపై విచారణ జరుపుతున్నారు. విచారణ జరుగుతున్న సమయంలో డిప్యూటీ స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేయడంపై చర్చ నడుస్తుంది



# గూగుల్ డేటా సెంటర్..
## వంద అనుమానాలు




విశాఖపట్టణం,అక్టోబర్ 24 (భారత శక్తి)

గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద ౦ఎ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికా బయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది. ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడం కోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆ తర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వత ఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేల ఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్పామంటోంది. అప్పటి ఐటీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీ అన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తుర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో 100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్ జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావం ఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికి ఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతో పోటీని తట్టుకోవడానికి ఎక్కువగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో 25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇచ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభం ఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటా సెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ ౦ఎ సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11–19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4–7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3–5% అవసరం అవుతుందని అర్థం అవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25ఓఅ అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైన విషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సులో ఉన్న సమాచారం ప్రకారం 1 ఉచి డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒక రోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అని కాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్ మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగా ఉంచడం గురించి. పెట్టుబడులు కన్ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగి పోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవి కాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు. కానీ పైన చర్చించిన మిగిలిన విషయాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు.

# కొలికపూడిపై చర్యలకు రంగం సిద్ధం



విజయవాడ, అక్టోబర్ 24 (భారత శక్తి)
రాజకీయాలలో ఉన్నప్పుడు ఒక మాటకు కట్టుబడి ఉండాలి. ఒక పార్టీ గుర్తు మీద గెలిచినప్పుడు.. పార్టీ విధానాలకు లోబడి పని చేయాలి. అలా కాకుండా గెలిచిన తర్వాత నా ఇష్టం వచ్చినట్టు చేస్తా.. నాకు నచ్చినట్టు ఉంటా.. అని అంటే కుదరదు. ప్రస్తుతం ఏపీలోని టిడిపి లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ పార్టీ తిరువూరు ఎమ్మెల్యే అడ్డగోలుగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే ఒకసారి ఆయన అధినేత ఆగ్రహాన్ని చవిచూశారు. ఇప్పుడు ఏకంగా మరింత కవ్వింపు చర్యలకు దిగారు.గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాసరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. అంతకుముందు శ్రీనివాసరావు కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ డిబేట్ల లో పాల్గొనేవారు. విషయ పరిజ్ఞానం ఉన్న నేపథ్యంలో శ్రీనివాసరావు కు చంద్రబాబు టికెట్ ఇచ్చారు. వైసిపి పరిపాలనపై విసుగు చెందిన ప్రజలు శ్రీనివాసరావుకు జై కొట్టారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఏదో ఒక వివాదంలో శ్రీనివాసరావు ఉంటూనే ఉన్నారు.. అప్పట్లో టిడిపి నేత రమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఆందోళన చేశారు. ఏకంగా ధర్నా చేసి తిరువూరులో సంచలనం సృష్టించారు. దానిని మర్చిపోయిన తర్వాత ఇంకా కొన్ని భూ వివాదాలలో వేలు పెట్టారు. ఇవన్నీ కూడా పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిపోయాయి. దీనికి తోడు ఆయన వ్యవహార శైలి కూడా కింది స్థాయి కార్యకర్తలకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల కాలంలో శ్రీనివాసరావు మీద అధిష్టానానికి విపరీతంగా ఫిర్యాదులు వస్తున్నాయి. అప్పట్లో రమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఆందోళన చేసినప్పుడు.. వైసిపి అనుకూల మీడియా విపరీతమైన ప్రచారం కల్పించింది. శ్రీనివాసరావుతో అప్పట్లో చంద్రబాబు మాట్లాడారు. ఆ తర్వాత సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అంతటితోనే శ్రీనివాసరావు ఆగలేదు. ఇప్పుడు ఏకంగా విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్ని పై శ్రీనివాసరావు విమర్శలు చేశారు. ఇందులో డబ్బుల వ్యవహారాన్ని తెరపైకి తీసుకురావడంతో ఒక్కసారిగా సంచలనంగా మారింది.తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తాను చిన్నికి ఐదు కోట్లు ఇచ్చినట్టు శ్రీనివాసరావు ఆరోపించారు. బ్యాంకు స్టేట్మెంట్ కూడా వాట్సాప్ పెట్టారు.. అనేక పర్యాయాలు తాను డబ్బులు పంపించినట్టు అందులో శ్రీనివాసరావు పేర్కొన్నారు. అయితే దీనిపై చిన్ని కూడా స్పందించారు. దొంగే దొంగని అరుస్తున్నాడని.. ఆ ఆరోపణలపై సాక్ష్యాలు కూడా ఇవ్వాలని చిన్ని డిమాండ్ చేశారు. తాను డబ్బులు సంపాదించుకోవాలనుకుంటే తిరువూరు దాకా అవసరం లేదని.. ఎలాంటి వ్యాపారాలు చేసిన సరే డబ్బులు వస్తాయని చిన్ని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై శ్రీనివాసరావు, చిన్నిని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్రవారం ఎన్టీఆర్ భవన్ కు రావాలని ఆదేశాలు జారీ చేశారు.టిడిపి అనుకూల మీడియా మాత్రం శ్రీనివాసరావు వ్యవహార శైలిపై మరో విధంగా కథనాలను ప్రసారం చేస్తోంది. శ్రీనివాసరావుకు ఇప్పటికే అనేక అవకాశాలను చంద్రబాబు ఇచ్చారని.. ఇకపై ఇచ్చే ప్రసక్తి లేదని.. పార్టీ నుంచి బయటికి పంపించడమే మిగిలి ఉందని చెబుతున్నాయి. దీంతో శ్రీనివాసరావుకు ఉద్వాసన తప్పదని తెలుస్తోంది. అయితే శ్రీనివాసరావును బయటికి పంపించే విషయంపై ఇంతవరకు టిడిపి అధికారికంగా ప్రకటన చేయలేదు. ప్రస్తుతం చంద్రబాబు విదేశాలలో ఉన్నారు. శ్రీనివాసరావు వ్యవహారంపై ప్రభుత్వం నుంచి ఒక క్లారిటీ రావాలంటే ఇంకా కాస్త సమయం పడుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ శ్రీనివాసరావు వల్ల కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది తప్పడం లేదని సమాచారం.




# అన్నిమంచి శకునాలే...

విజయవాడ, అక్టోబరు 24,
ఆంధ్రప్రదేశ్ కు అన్నీ శుభశకునాలే. ఒకవైపు విశాఖకు ఐటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందం కూడా కుదిరింది. ఇది మిగతా రాష్ట్రాల్లో కూడా చర్చకు దారితీస్తోంది. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒకవైపు విశాఖకు ఐటి పరిశ్రమలు.. ఇంకోవైపు అమరావతికి విదేశీ పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో ఉండగా అక్కడి పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా శోభ గ్రూప్ చైర్మన్ పిఎన్సి మీనన్ తో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో అధునాతన లైబ్రరీ ఏర్పాటు కోసం 100 కోట్ల రూపాయల విరాళం ప్రకటించింది శోభ గ్రూప్ ఆఫ్ కంపెనీస్. ఇది నిజంగా అమరావతికి శుభవార్త.ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతిని నిర్మించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. నవ నగరాలను నిర్మించి ప్రపంచ పటంలో అమరావతికి చోటు కల్పించాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందుకే అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రపంచం గుర్తించేలా నిర్మాణాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వరల్డ్ క్లాసు లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అదే విషయాన్ని తన దుబాయ్ పర్యటనలో శోభ గ్రూప్ చైర్మన్కు చెప్పడంతో ఆయన అంగీకరించారు. 100 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి4 కార్యక్రమం గురించి కూడా ఆయనకు వివరించారు సీఎం చంద్రబాబు.అమరావతిలో 150 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లైబ్రరీ నిర్మాణం ప్రారంభించిన 24 నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. దీంతో పాటుగా రాష్ట్రంలోని 175 శాసనసభ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీల ఏర్పాటుకు నిర్ణయించారు. కొత్త జిల్లాల ప్రాతిపదికన మోడల్ లైబ్రరీల నిర్మాణం ఉండనుంది.

# 4 గంటల్లో సింగపూర్...




విజయవాడ, అక్టోబర్ 24 (భారత శక్తి)
ఏపీలో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి ఇప్పటికే పనులు ప్రారంభం అయ్యాయి. మరోవైపు ప్రైవేటు సంస్థలకు కేటాయించిన భూముల్లో నిర్మాణాలు ప్రారంభించాయి. ఒకేసారి 12 ప్రధాన బ్యాంకుల కేంద్ర కార్యాలయాల నిర్మాణం ప్రారంభం కానుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సమక్షంలో వాటికి శంకుస్థాపన జరగనుంది. ప్రపంచ దిగ్గజ పర్యాటక సంస్థలు అమరావతికి వస్తున్నాయి. పేరు మోసిన హోటళ్ల నిర్మాణం కూడా జరగనుంది. ఇటువంటి తరుణంలో విజయవాడ విమానాశ్రయానికి ప్రముఖుల తాకిడి పెరిగింది. అందుకే కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. పలు ప్రైవేటు విమానయాన సంస్థలు సైతం కొత్త సర్వీసులు నడిపేందుకు ముందుకు వస్తున్నాయి. ఆక్యుపెన్సికి అనుగుణంగా సర్వీసుల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటున్నారు. తాజాగా ఇండిగో సంస్థ సింగపూర్ కు డైరెక్ట్ ఫ్లైట్ను ప్రారంభించింది. ఎందుకు ముహూర్తంతో పాటుగా టికెట్ ధర, విమాన వేళలను సైతం సంస్థ ప్రకటించింది. తద్వారా నాలుగు గంటల్లో సింగపూర్ కు వెళ్లే అవకాశం దక్కుతోంది.సింగపూర్ తో ఏపీకి ప్రత్యేక అనుబంధం ఉంది. అక్కడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువ. ఏపీకి చెందిన లక్షలాది మంది అక్కడ స్థిరపడ్డారు. వర్తక, వాణిజ్య అవకాశాలు కూడా అక్కడ ఎక్కువ. ఈ తరుణంలో సింగపూర్ కు విమాన రాకపోకలు పెరిగాయి. దీనిని గుర్తించిన ఇండిగో సంస్థ విజయవాడ నుంచి నేరుగా సింగపూర్ కు విమాన సర్వీసులు ప్రారంభించనుంది. నవంబర్ 15 నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. దీనికి సంబంధించిన చార్జీలు, టైమింగ్స్ ను సైతం ప్రకటించారు.సామాన్య మధ్య తరగతి ప్రజల అవసరాల దృష్ట్యా టికెట్ ధరలను అందుబాటులోకి ఉంచింది ఇంటికివ సంస్థ. టికెట్ ధరను ఎనిమిది వేల రూపాయలుగా నిర్ణయించింది. సింగపూర్ నుంచి బయలుదేరే విమానం ఉదయం 7:45 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటుంది. అదే విమానం ఉదయం 10 గంటలకు తిరిగి బయలుదేరుతుంది. మధ్యాహ్నం రెండు ఐదు గంటలకు సింగపూర్ లోని సాంగి విమానాశ్రయానికి చేరుకుంటుంది. ప్రయాణ సమయం కేవలం నాలుగు గంటల మాత్రమే. ఇప్పటికే ఈ విమానానికి సంబంధించిన టిక్కెట్ల విక్రయాలు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వారంలో మూడు రోజులపాటు మాత్రమే ఈ సర్వీసులు నడవనున్నాయి. మంగళవారం, గురువారం, శనివారం మాత్రమే ఈ విమానాలు నడుస్తాయి. 180 నుంచి 230 సీట్ల సామర్థ్యం వరకు ఉంటుంది. అయితే ప్రయాణికుల రద్దీ పెరిగితే మాత్రం ఇండిగో విమాన సర్వీసుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# మృతులను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు

## సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

విజయవాడ అక్టోబర్ 24 (భారత శక్తి)
కర్నూల్ లో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో మరణించిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాల సేకరణ జరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంటుకు ఆదేశాలు ఇచ్చామన్నారు.




" బస్సులోనే భౌతిక కాయాలు ఉన్నాయి పరిస్థితులకు అనుగుణంగా ఘటన స్థలం వద్దే భౌతిక కాయాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం . ఫోరెన్సిక్ వైద్యులను ఘటన స్థలానికి పంపించాం. భౌతిక కాయాల తరలింపునకు మహాప్రస్తానం వాహనాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. చనిపోయిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాలు కూడా సేకరిస్తున్నాం. స్వల్పగాయాలతో 12 మంది ఆసుపత్రిలో చేరారు. ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రుల్లో ఆరుగురు డిశ్చార్జి అయ్యారు. బస్సులో (ఎత్తు) నుంచి దిగడంవల్ల ఒకరికి ఎక్కువ దెబ్బలు తగిలాయి. ఈయన ఆరోగ్య పరిస్తితి నిలకడగానే ఉందని అన్నారు.

# టార్గెట్ అనిత

శ్రీకాకుళం, అక్టోబర్ 24 (భారత శక్తి)
వైసీపీ నేతలకు హోంమంత్రి వంగలపూడి అనిత టార్గెట్ అయ్యారనిపిస్తుంది. తరచూ వంగలపూడి అనిత జగన్ ను ఏకవచనంతో సంభోదించడంతో పాటు జగన్ ను పులివెందుల ఎమ్మెల్యేగా పదే పదే అనిత మాట్లాడుతుండటతో వైసీపీ నేతలు ఆమెను లక్ష్యంగా చేసుకున్నారన్న అభిప్రాయంలో టీడీపీ నాయకత్వం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఏదో ఒక ఘటన జరుగుతుంది. హత్యలు, అత్యాచారాలు జరిగినప్పుడల్లా వైసీపీ నేతలు వెంటనే అక్కడకు వాలిపోయి శాంతిభద్రతల సమస్య అంటూ గళమెత్తుతున్నారు. కందుకూరులో వాహనంతో తొక్కించి చంపిన ఘటన కావచ్చు. తునిలో బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన కావచ్చు. అనిత పైనే వైసీపీ నేతలు విమర్శలు ఎక్కుపెడుతున్నారు.. ఇక వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్ పై కూడా వైసీపీ అక్కడి మత్స్యకారులకు అండగా నిలిచింది. అక్కడి మత్స్యకారులు తమ ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ అవసరం లేదని ఆందోళన చేస్తున్నారు. అయితే జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నేతలు నిన్న రాజయ్యపేట గ్రామానికి వెళ్లారు. అక్కడ బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతు ప్రకటించారు. జగన్ కూడా త్వరలోనే ఈ ప్రాంతంలో పర్యటిస్తారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అంటే నేరుగా హోంమంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావు పేట నియోజకవర్గంలో జగన్ పర్యటన మరింత హీట్ ను పెంచుతుందని భావిస్తున్నారు. మరొకవైపు



రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నా, తమ పార్టీ కార్యకర్తలపై నమోదవుతున్న అక్రమ కేసులతో పాటు, పలు అంశాలు వైసీపీ అధినేత జగన్ పై చేస్తున్న విమర్శలు హోంమంత్రి అనితను లక్ష్యంగా చేసుకున్నారని టీడీపీ నేతలు అంటున్నారు.అయితే వైసీపీ నేతలు మాత్రం తాము వంగలపూడి అనితను ఎందుకు లక్ష్యంగా చేసుకుంటామని, ఒక ఘటన జరిగినప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఖచ్చితంగా స్పందిస్తామని, హోంమంత్రిగా ఎవరున్నా తమ రియాక్షన్ అలాగే ఉంటుందని, ఇందులో ప్రత్యేకించి ఒకరిని లక్ష్యంగా చేసుకునేది ఉండదని వైసీపీ నేతలు అంటున్నారు. మొత్తం మీద వైసీపీ వర్సెస్ వంగలపూడి అంటూ సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ మాత్రం పెద్దయెత్తున కామెంట్స్ పెడుతుంది.

# ఒక్కొక్కరూ దూరమవుతున్నారా

ఒంగోలు, అక్టోబర్ 24 (భారత శక్తి)
కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి వ్యవహారం వైసీపీలో హాట్ టాపిక్ గా మారింది. అసలు ఆయన పార్టీలో ఉన్నారా? లేదా? అన్న అనుమానం వైసీపీ నేతల్లో కలుగుతుంది. వైసీపీలో మాత్రం యాక్టివ్ గా లేరని మాత్రం ఖచ్చితంగా చెప్పాలి. ఒక రకంగా చూస్తే మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల నుంచి వైదొలగారా? లేక ఇతర పార్టీల వైపు చూస్తున్నారా? అన్న అనుమానం ఆ పార్టీ నేతలకు కూడా కలుగుతుంది. మానుగుంట మహీధర్ రెడ్డి కుటుంబానికి మంచి పట్టున్న నియోజకవర్గంలో వైసీపీ కార్యక్రమాలు సక్రమంగా జరగకపోవడం పై కూడా పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. అదే సమయంలో గత ఎన్నికల్లో మానుగుంట మహీధర్ రెడ్డికి టిక్కెట్ కూడా దక్కలేదు ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఒకప్పుడు ప్రకాశం జిల్లాలో ఉన్న నియోజకవర్గం కందుకూరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983 నుంచి చూస్తే ఈ నియోకవర్గంలో టీడీపీ అంత సానుకూల పరిస్థితులు లేవు. 1983 నుంచి 2024 వరకు జరిగిన ఎనిమిది ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 1994, 1999, 2024 ఎన్నికల్లో మాత్రమే విజయం సాధించింది. కందుకూరు నియోజకవర్గం మానుగుంట ఫ్యామిలీకి కంచుకోటే అని చెప్పాలి. మానుగుంట ఫ్యామిలీకి చెందిన మానుగుంట మహీధర్ రెడ్డి, ఆయన తండ్రి ఆదినారాయణ రెడ్డి ఇక్కడ నుంచి చెరో మూడు సార్లు మొత్తంగా ఆరు సార్లు విజయం సాధించారు. మానుగుంట మహీధర్ రెడ్డి తండ్రి మానుగుంట ఆదినారాయణ రెడ్డి 1972లో ఇండిపెండెంట్గా విజయం సాధించారు. 1983, 1985లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభంజనం వీచినా కందుకూరులో మాత్రం ఆదినారాయణ రెడ్డి విజయం సాధించారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో... అయితే గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కందుకూరు టిక్కెట్ ను మానుగుంట మహీధర్ రెడ్డికి కాదని బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఇచ్చారు. ఆయనను కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండగా అక్కడి నుంచి మార్చి కందుకూరు టిక్కెట్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎక్కువగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పరిమితమవుతున్నారు. ఇటీవల తిరిగి జగన్ మానుగుంట మహీధర్ రెడ్డితో మాట్లాడేందుకు ప్రయత్నించినా సున్నితంగా తిరస్కరించారంటున్నారు. ఇటీవల జరిగిన కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్య విషయంలోనూ మానుగుంట మహీధర్ రెడ్డి కనిపించకపోవడం కూడా ఈ ఊహాగానాలకు మరింత ప్రచారాన్ని పెంచింది.

# మరో సర్జికల్ స్ట్రైక్ అడుగులు

ముంబై, అక్టోబర్ 24 (భారత శక్తి)
ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్



దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళ్తుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది.అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టు స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో రూపొందించిన తొలి విడత బ్రహ్మోస్ మిసైల్స్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. “పాకిస్తాన్లోని ప్రతి అంగుళం మా బ్రహ్మోస్ మిసైల్స్ రేంజ్ లోనే ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా బ్రహ్మోస్ రేంజ్ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. దానిద్వారా మన శత్రువుకు సత్తా ఏమిటో చూపించాం. పాకిస్తాన్ దేశానికి జన్మనివ్వగలిగిన ఇండియా.. అవసరమైతే ఏమైనా చేస్తున్నారని నిరూపించింది. అందువల్లే పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉంటే మంచిది. అనవసరంగా మా దేశాన్ని గెలికితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని” కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెచ్చరించారు.కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేసిన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్ దేశానికి మరో షాక్ తప్పదా అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతోంది. ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ దేశానికి చుక్కలు చూపిస్తోంది. పాకిస్తాన్ సైనికులను దారుణంగా హతమార్చుతోంది. సరిహద్దుల వద్ద ఆఫ్ఘనిస్తాన్ భీకరంగా కాల్పులు జరుపుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో పాకిస్తాన్ దేశం పైకి భారత్ గనుక ఆపరేషన్ సిందూర్ లేదా సర్జికల్ స్ట్రైక్స్ ను చేపడితే పరిస్థితి మరో విధంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.


దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని Follow us on @SCRailwayindia అనుసరించండి. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.inపై చూడగలరు.

**No.Y/C. e-Auction/HYB/2025-26**
తేదీ : 24.10.2025

PUB/1346

ద.మ రైల్వేలోని హైదరాబాద్ డివిజన్లో మిస్లేనియస్ స్టాటిక్ సర్వీస్ మరియు పార్కింగ్ కేటగిరీ ద్వారా వాణిజ్య ప్రచార కాంట్రాక్టుల ప్రదానం.
ఇ-వేలం షెడ్యూలు దిగువ విధంగా క్రింద ఇవ్వబడినది.

| క్ర. సం. | కేటగిరీ | కేటలాగ్ నం | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | MSS-HYB-ALW-STGen-100-25-1 (మిస్లేనియస్ స్టాటిక్ సర్వీసులు - స్టాటిక్ జనరల్ | HYB-MSS-GEN-02 | ఆల్వాల్ హాల్ట్ స్టేషన్లోని సర్క్యులేటింగ్ ఏరియా వద్ద చాట్ స్టాల్/డ్రైవ్ ఇన్స్తో ఫుడ్ ట్రక్స్ / జ్యూస్బార్ | 6-11-25 | 11:00 | 11:30 |
| 2 | MSS-HYB-SFX-STGen-97-25-1 (మిస్లేనియస్ స్టాటిక్ సర్వీసులు - స్టాటిక్ జనరల్ | HYB-MSS-GEN-02 | సఫిల్గూడ హాల్ట్ స్టేషన్లోని సర్క్యులేటింగ్ ఏరియా వద్ద చాట్ స్టాల్/ డ్రైవ్ ఇన్స్తో ఫుడ్ ట్రక్స్ / జ్యూస్బార్ | 6-11-25 | 11:10 | 11:40 |
| 3 | MSS-HYB-KRNT-STGen-100-25-1 (మిస్లేనియస్ స్టాటిక్ సర్వీసులు - స్టాటిక్ జనరల్ | HYB-MSS-GEN-02 | కర్నూలు సిటీ స్టేషన్లోని సర్క్యులేటింగ్ ఏరియా వద్ద చాట్ స్టాల్/డ్రైవ్ ఇన్స్తో ఫుడ్ ట్రక్స్ / జ్యూస్బార్ | 6-11-25 | 11:20 | 11:50 |
| 4 | పార్కింగ్ | HYB-PRKG-0046 | 04 స్టేషన్లు అనగా మిర్జాపల్లి, గద్వాల, అక్కనపేట, గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్స్ | 7-11-25 | 10:00 | 11:00 |
| 5 | పార్కింగ్ | HYB-PRKG-0047 | గద్వాల రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ లాట్స్ | 12-11-25 | 10:00 | 10:30 |

A 1697 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

# లిక్కర్ లెక్కలు... కొడుకు కోసం జూపల్లి...

హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి)
తెలంగాణ ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని హామీ ఇచ్చి.. ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్టు కనిపించడం లేదు. పైగా రోజుకొక వివాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చులకన అవుతోంది. ఇటీవల మినిస్టర్లు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం ఏర్పడిన విషయం తెలిసిందే. ఇది సద్దుమణిగిన తర్వాత తెరపైకి మరో వివాదం వచ్చింది. ఈసారి ఏకంగా ఒక ఐఏఎస్ అధికారి వాలంటరీ రిజైన్ కు సంబంధించింది. ఆ అధికారి ఏదో కావాలని వీఆర్ఎస్ తీసుకోలేదు. దాని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ కారణాలే తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి.లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ విషయంలో తెలంగాణలో కలకలం రేగింది. ఎక్సైజ్ శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్న ఐఏఎస్ సయ్యద్ రిజ్వీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయడం కలకలం రేపుతోంది. డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారులు తన మాటను ఖాతరు చేయడం లేదని, ఆదేశాలను పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ లేఖలో ఆరోపించారాయన. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు మంత్రి జూపల్లి. ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఇద్దరూ తన ఆదేశాల్ని పట్టించుకోకుండా? విధులకు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నది మంత్రి బాధ. అయితే? లేఖ తర్వాత ఈ ఎపిసోడ్ కొత్త మలుపు తిరిగింది. మంత్రి తనమీద సీఎస్‌కు ఫిర్యాదు చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ?.స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ వీఆర్ఎస్‌కు అనుమతిస్తూ? సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు కూడా. అంతలోనే ఇంకో ట్విస్ట్ ఇచ్చారు మంత్రి. వీఆర్ఎస్‌కు రిజ్వీ పెట్టుకున్న దరఖాస్తును ఆమోదించ వద్దంటూ? సీఎస్‌కు మరో లేఖ రాశారాయన. ఈ నెల 31 నుంచి రిజ్వీ పదవీ విరమణ అమల్లోకి వస్తుందని బుధవారమే ఉత్తర్వులు



కూడా జారీ చేసేశారు చీఫ్ సెక్రెటరీ.క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రెండో లేఖ ఇటు రాజకీయ వర్గాలు, అటు బ్యూరోక్రాట్స్‌లో చర్చనీయాంశం అయింది. మంత్రి లేఖతో ఒక్కసారిగా ఎక్సైజ్ శాఖలో అంతర్గత విభేదాలు బయటపడ్డట్టయింది. రిజ్వీ వీఆర్ఎస్‌కు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వొద్దంటూ? సీఎస్‌తో వదిలిపెట్టకుండా ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కూడా మంత్రి జూపల్లి లేఖ రాయడం ఇంకా కాక పెంచుతోంది. తన విషయంలో రిజ్వీ అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా? అక్రమాలకు పాల్పడ్డారంటూ తాజా లేఖలో ఆరోపించారు జూపల్లి.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని.. మంత్రిగా తన విధులకు కూడా ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. మద్యం బాటిళ్లపై సెక్యూరిటీ కోసం వేసే హోలోగ్రామ్ స్టిక్కర్ల కాంట్రాక్టును 11 ఏళ్లుగా ఒకే కంపెనీకి ఇస్తున్నారని, మరింత భద్రతతో, లేబుల్స్ మార్చి టెండర్లు పిలవాలని చెప్పినా కనీసం పట్టించుకోలేదని, మళ్లీ పాత వారికే కాంట్రాక్టు కట్టబెట్టారని లేఖలో ప్రస్తావించారు జూపల్లి.ఇక చిట్టి సృజన్ కేసులో బకాయిలతో పాటు కాంపౌండింగ్ ఫీజు విషయంలో ఇచ్చిన సూచనలను రిజ్వీ పెడచెవిన పెట్టారని తెలిపారు. క్యాప్రికార్న్ బ్లెండర్స్ నుంచి 6 కోట్ల 15 లక్షల రూపాయల్ని డెమరేజ్ చార్జీల కింద చట్టవిరుద్ధంగా వసూలుకు సంబంధించిన ఫైల్స్ ఇవ్వడానికి కూడా నిరాకరించారంటూ ఫైర్ అయ్యారు మినిస్టర్. టీజీబీసీఎల్ ఎండీ అడిగినా వివరాలు ఇవ్వకపోవడం దారుణమని, ఏబీడీ లిమిటెడ్ కంపెనీ మద్యం ఉత్పత్తి, గరిష్ఠ అమ్మకం ధర విషయంలో చేసిన జాప్యంతో సర్కార్ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందంటూ? సీఎం, సీఎస్‌కు రాసిన లేఖలో ఆరోపించారు జూపల్లి కృష్ణారావు. మరోవైపు లేబుల్స్, హోలోగ్రామ్ టెండర్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకే నడుచుకున్నామని? ఉన్నతాధికారుల సూచనల ప్రకారం ఫైల్స్ మూవ్ చేశామంటున్నారు ఆఫీసర్స్. తెలంగాణ ప్రభుత్వానికి నష్టం వాటిల్లే పనులు చేయలేదని? విధుల పట్ల నిర్లక్ష్యం వహించ లేదని చెబుతున్నారు. మంత్రి ఆదేశాలపై సీఎంవో అధికారులకు ఎప్పుడో సమాచారం ఇచ్చామని వివరణ ఇస్తున్నారు. ఈ పరిణామ క్రమంలో రిజ్వీ వీఆర్ఎస్‌పై ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్తుందోనన్నది ఆసక్తిగా మారింది.అంతేకాదు వాలంటరీ రిటైర్మెంట్ కు దరఖాస్తు చేసిన రిజ్వీ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు జరపాలని.. ఆయన దరఖాస్తును పక్కన పెట్టాలని కృష్ణారావు ఆ లేఖలో కోరారు. అంతేకాదు రిజ్వీ వ్యవహార శైలి వల్ల తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు తీవ్రంగా నష్టం వాటిలిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం గురించి రకరకాల చర్చలు జరుగుతున్నాయి. రిజ్వీ కి ఇంకా మూడు సంవత్సరాల పదవి కాలం ఉంది. అయినప్పటికీ ఆయన వీఆర్ఎస్ తీసుకోవడం పట్ల రకరకాల చర్చలు జరుగుతున్నాయి.మద్యం మీద హోలోగ్రామ్ టెండర్ విషయంలో ప్రభుత్వంలోని ఓ కీలక నాయకుడు తన అల్లుడికి ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఓ మంత్రి కూడా తన కుమారుడికి ఈ టెండర్ ఇవ్వాలని సదరు అధికారి మీద ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. అందువల్లే రిజ్వి తట్టుకోలేక వాలంటరీ రిటర్మెంట్ కు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. రిజ్వీ వ్యవహార శైలి పట్ల ఇప్పటికే మంత్రి కృష్ణారావు ఆగ్రహం గా ఉన్నారు. చీఫ్ సెక్రటరీ కి లేఖ కూడా రాశారు.. ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రిజ్వీ భేటీ అయ్యారు. అంతేకాదు క్యాబినెట్ సమావేశానికి ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో ఆయన హాజరయ్యారు. ఈ పరిణామాలన్నీ తెలంగాణ రాజకీయాలలో అత్యంత చర్చకు దారితీస్తున్నాయి. అయితే ఈ వ్యవహారం ఎక్కడికి దారితీస్తుంది? అనే ప్రశ్న కు త్వరలోనే సమాధానం లభించనుంది.

# అర్బన్ ప్రాంతాల్లో జీ ప్లస్ వన్

వరంగల్, అక్టోబర్ 24 (భారత శక్తి)
పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఉన్న తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో కూడా పేదలకు ఇల్ల విషయంలో సాయం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ పథకం వర్తింపజేస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఇరుకు స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు పక్కా ఇంటి వసతిని కల్పించేలా ఇందిరమ్మ పథకాన్ని వర్తింప చేస్తున్నాం. కనీసం 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జి ప్లస్ 1 తరహాలో ఇంటిని నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం. గ్రౌండ్ ఫ్లోర్లో 200 చదరపు అడుగులు మొదటి అంతస్తులో మరో 200 చదరపు అడుగులు నిర్మించుకునేలా ఈ మేరకు జీవో ఎంస్ నె 69 ద్వారా ఉత్తర్వులు జారీ చేశాం." పట్టణ ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇంటి వసతిని కల్పించాలన్న లక్ష్యంతోపాటు, స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకుని కొన్ని సడలింపులు ఇచ్చామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు పక్కా ఇంటి వసతి కోసం కొద్ది కాలంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అధ్యయనం చేశామని వెల్లడించారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, నగరాల్లోని పేదలు సొంత ఇంటిని నిర్మించుకోడానికి తగిన స్థలం లేక, అరకొర వసతులతో తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అటువంటి వారి కోసం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనేక మంది 60 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణంలోని రేకుల షెడ్లు, ఇతరత్రా తాత్కాలిక ఏర్పాట్లతో జీవిస్తున్నారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఆర్‌సిసి స్లాబుతో పక్కా ఇంటిని నిర్మించాలంటే తగిన స్థలం అందుబాటులో లేదన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి పట్టణ ప్రాంతాల్లో జి ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతినిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశల వారీగా నిర్మాణపు పనుల స్థాయిని బట్టి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.జి+1 విధానంలో పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారులు 96 చదరపు అడుగుల విస్తీర్ణంలో , 70 అడుగుల విస్తీర్ణంలో వేర్వేరుగా రెండు గదులతోపాటు, కనీసం 35.5 చదరపు అడుగుల్లో వంటగదిని నిర్మించుకోవాలి, ప్రతి ఇంటికి ప్రత్యేకంగా టాయిలెట్, బాత్ రూంలు తప్పనిసరిగా ఉండాలని, ఈ ఇంటి నిర్మాణం ఆర్ సిసి స్లాబ్ తో ఉండాలని, ఇందుకు సంబంధించిన స్ట్రక్చరల్ డిజైన్లకు డిఇఇ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.మొదటి అంతస్తు ? రూఫ్ లెవల్ వరకు నిర్మాణం అయితే రూ. 1 లక్ష , అటు తరువాత గ్రౌండ్ ఫ్లోర్ ? రూఫ్ వేసిన తరువాత రూ.1 లక్ష, ఆపైన ఫస్ట్ ఫ్లోర్‌లో కాలమ్స్, స్లాబ్, గోడల నిర్మాణాలు పూర్తి అయితే రూ.2 లక్షలను, ఇంటి నిర్మాణపు పూర్తి అయిన తరువాత మరో లక్ష రూపాయలను విడుదల చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక ఎత్తు అయితే, పట్టణ ప్రాంతాల్లో మరో ఎత్తు అని, ఇది ప్రభుత్వానికి ఒక సవాల్ అని దీనిని దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

# చిక్కుల్లో పడ్డ ఉదయ్ నిధి

చెన్నై అక్టోబర్ 24 (భారత శక్తి)
తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చిక్కుల్లో పడ్డారు. ఇన్‌స్టాగ్రామ్‌లో బిగ్‌బాస్ నటి గ్లామర్ ఫోటోలను రీపోస్ట్ చేశారు. అయితే వెంటనే గుర్తించి.. వాటిని డిలీట్ చేసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉదయనిధి స్టాలిన్ రీపోస్ట్‌ను నెటిజన్లు.. అప్పటికే స్క్రీన్‌షాట్లు తీసి నెట్టింట వైరల్ చేశారు. దీంతో డిప్యూటీ సీఎంపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఇక ఇది పొరపాటున జరిగిందని ఉదయనిధి స్టాలిన్ ఫ్యాన్స్ పోస్ట్‌లు పెడుతున్నారు.రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర ప్రముఖులు సోషల్ మీడియాలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే నెటిజన్ల చేతిలో ట్రోల్స్, మీమ్స్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. వాళ్లు చేసే పోస్ట్‌లు, పెట్టే ఫోటోలు, షేర్లు, కామెంట్ల విషయంలో.. ఇలా ప్రతీ ఒక్కటి ఆచితూచి వ్యవహరించాల్సి ఉంటుంది. ఏ చిన్న పొరపాటు చేసి దొరికిపోయినా.. ఆ తర్వాత పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. అలాంటి ఘటనే ఇప్పుడు జరిగింది. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ .. మరోసారి వార్తల్లోకి ఎక్కారు. బిగ్‌బాస్ కంటెస్టెంట్ నివాషిని కృష్ణన్ గ్లామరస్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పొరపాటున రీపోస్ట్ చేయడంతో నెటిజన్లకు చిక్కి ట్రోల్స్‌కు గురవుతున్నారు.అయితే ఆ రీపోస్ట్‌ను ఉదయనిధి స్టాలిన్ వెంటనే డిలీట్ చేసినా.. ఈ స్క్రీన్‌షాట్లు మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తమిళ బిగ్‌బాస్ 6 ద్వారా గుర్తింపు పొందిన నటి, మోడల్.. నివాషిని కృష్ణన్.. తనకు సంబంధించిన కొన్ని గ్లామరస్ ఫోటోలను ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. ఉదయనిధి స్టాలిన్ వాటిని రీపోస్ట్ చేశారు. దీంతో ఈ వ్యవహారం.. సోషల్ మీడియాలో ప్రముఖులు పాటించాల్సిన అప్రమత్తతను మరోసారి గుర్తు చేసింది.ఇక ఈ రీపోస్ట్‌ను వెంటనే గుర్తించిన నెటిజన్లు.. స్క్రీన్‌షాట్లు తీసి వైరల్ చేశారు. దీంతో తాను చేసిన పొరపాటును



గుర్తించిన ఉదయనిధి స్టాలిన్.. వెంటనే ఆ పోస్ట్‌ను డిలీట్ చేసినా.. అప్పటికే అది సోషల్ మీడియా మొత్తం చక్కర్లు కొట్టింది. దీంతో నెటిజన్లు మీమ్స్, జోకులతో ఉదయనిధి స్టాలిన్‌ను ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు.నివాషిని కృష్ణన్‌కు డీఎంకే పార్టీలోకి స్వాగతం పలుకుతూ కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ దెబ్బకు నివాషిని కృష్ణన్.. తన పోస్ట్‌కు కామెంట్లను ఆఫ్ చేశారు. అయినప్పటికీ ఈ వివాదంపై ట్రోలింగ్ మాత్రం ఆగలేదు. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. అక్కడి రాజకీయాలు ఇప్పటికే హీటెక్కగా.. ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.మరోవైపు.. ఉదయనిధి స్టాలిన్‌కు డీఎంకే కార్యకర్తలు, అభిమానులు మద్దతుగా నిలిచారు. అది కేవలం పొరపాటున చేసిన రీపోస్ట్ మాత్రమేనని.. ఎలాంటి ఉద్దేశం లేదని వారు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా అది అంత వర్కవుట్ కాలేదు. తమిళనాడు మూలాలు ఉన్నప్పటికీ.. నివాషిని కృష్ణన్ సింగపూర్‌లో మోడల్‌గా పనిచేస్తున్నారు. అక్కడ అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ఆమె తమిళ బిగ్‌బాస్ ఆరో సీజన్‌లో కామనర్ (సాధారణ వ్యక్తి) గా పాల్గొన్నారు. అంతే కాకుండా ఓహో ఎంతన్ బేబీ అనే సినిమాలోనూ నివాషిని కృష్ణ నటించారు.

# బోసన్ అడ్డంకులకు చెక్..

నిజామాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి)
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు .ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాల పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ.. బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోంది

అక్రమ మార్గాలు..

మరో వైపు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ సన్నబియ్యం పక్కదారి పడుతున్నట్టు సమాచారం అందుతోంది. నిత్యం నిరుపేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని దళారులు వెంకటియ తండా , గిరిపురం ,చిల్లంచర్ల, గ్రా మాల నుంచి అత్యధికంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నా, సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించడం లేదన్న ఆ రోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అన్నపూర్ణగా విరాజిల్లుతున్నా, ప్రభుత్వం ఉచితం గా ఇస్తున్న ఈ బియ్యం కొందరి కక్కుర్తి కారణంగా లాభార్జనకు సాధనంగా మారుతోం ది.

మరిపెడ మండలం నుండి సూర్యాపేట జిల్లా వంటి సరిహద్దు ప్రాంతాలకు ఈ బి య్యాన్ని రహస్యంగా తరలిస్తున్నట్లు సమాచారం. నల్లబజారులో సాగుతున్న ఈ వ్యా పారంలో, మార్కెట్లో కిలో రూ.50 నుంచి రూ.90 వరకు పలుకుతున్న సన్నబియ్యాన్ని దళారులు రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి కేవలం రూ.10 నుండి రూ.15 ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. పేదల ఆకలిని పెట్టుబడి గా మార్చుకొని ఈ దందా గిరిపురం,అనేపురం, చిల్లంచర్ల కేంద్రంగా సాగుతోంది.సేకరించిన ఈ బియ్యాన్ని కాకరావయి ప్రాంతా నికి భారీఎత్తున చేరవేసి, అధిక ధరలకు అమ్ముకుంటూ లాభాలను ఆర్జిస్తున్నారు. దళారుల ముఠా చాకచక్యంగా ఈ అక్రమ రవాణాను నడుపుతున్నా, అధికారులు కేవ లం నామమాత్రపు చర్యలు తీసుకుని, చేతు లు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నా యి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, పేదల సరుకును దోచుకుంటున్న ఈ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అధికారు లు వెంటనే మేల్కొని ఈ సన్నబియ్యం దారి మళ్లింపును పూర్తిస్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.సన్నబియాన్ని ప్రతి ఒక్కరు అమ్ముకుంటున్నారు.

## భారత్ బంద్కు మావోయిస్టుల పిలుపు.. సరిహద్దుల్లో హై అలర్ట్

హైదరాబాద్ అక్టోబర్ 24 (భారత శక్తి)
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం భారత్ బంద్కు పిలుపునిస్తూ మావోయిస్టు పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. బంద్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తెలంగాణా, ఆంధ్ర, ఛత్తీస్ గడ్ సరిహద్దులో హై అలెర్ట్ ప్రకటించి, పెద్ద ఎత్తున భద్రతా బలగాలు, పోలీసులు మోహరించారు. ఈ మేరకు ఏజెన్సీ ప్రాంత ప్రజాప్రతినిధులను మైదాన ప్రాంతాలకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం.

## భారత్ బంద్కు మావోయిస్టుల పిలుపు.. సరిహద్దుల్లో హై అలర్ట్

హైదరాబాద్ అక్టోబర్ 24 (భారత శక్తి)
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం భారత్ బంద్కు పిలుపునిస్తూ మావోయిస్టు పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. బంద్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తెలంగాణా, ఆంధ్ర, ఛత్తీస్ గడ్ సరిహద్దులో హై అలెర్ట్ ప్రకటించి, పెద్ద ఎత్తున భద్రతా బలగాలు, పోలీసులు మోహరించారు. ఈ మేరకు ఏజెన్సీ ప్రాంత ప్రజాప్రతినిధులను మైదాన ప్రాంతాలకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం.

## టోల్ ప్లాజా వద్ద 100 కిలోల గంజాయి స్వాధీనం

మెదక్ అక్టోబర్ 24 (భారత శక్తి)
తూప్రాన్ టోల్ గేట్ వద్ద గంజాయి భారీగా పట్టుబడింది. సౌత్ జోన్ టాస్కోఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. కారు లో బీదర్ నుండి హైదరాబాద్ తరలిస్తుండగా 100 కిలోల గంజాయి దొరికింది. పోలీసుల నుండి తప్పించే ప్రయత్నంలో ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టి కారు బోల్తాపడింది. పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు, ఇద్దరు మహిళలు వున్నట్లు సమాచారం.

## బస్సు దగ్ధం ఘటన దురదృష్టకరం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం

అమరావతి అక్టోబర్ 24 (భారత శక్తి)
హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరు ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. . ఈ ఘటనలో ఇప్పటికే 10 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం తరపున సూచించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు.

## బాధితుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు డీఐజీ...

కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై డీఐజీ కోయా ప్రవీణ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా 11 మంది మృతదేహాలను ఇప్పటివరకు గుర్తించామని ఆయన తెలిపారు. బస్సులో సిబ్బందితో కలిపి మొత్తం 43 మంది ఉన్నారని, అందులో 23 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని డీఐజీ చెప్పారు. అంతేకాక, బైక్ పై వెళ్తున్న వ్యక్తి కూడా చనిపోయారని, అతని డెడ్బడీ రోడ్డు పక్కన ఉందని అన్నారు. ప్రస్తుతం ప్రమాదంపై డ్రైవర్లను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు డీఐజీ వెల్లడించారు...

## బుల్లితెరపై బిలియనీర్

ముంబై, అక్టోబర్ 24 (భారత శక్తి)
బిల్‌గేట్స్.. పరిచయం అక్కరలేని పేరు. ప్రపంచ కుబేరుల్లో ఒకరు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు. గతేడాది భారత్‌లో పర్యటించిన బిల్‌గేట్స్ చాయ్‌వాలాతో ఫొటోలు దిగి ఆశ్చర్యపర్చాడు. ఇక బిల్‌గేట్స్‌కు మన ఐటీ నిపుణులు అంటే ఎక్కువ ఇష్టం. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న బిల్‌గేట్స్.. త్వరలో బుల్లితెరపై మెరవబోతున్నాడు. హిందీ టెలివిజన్‌లో అత్యధిక ప్రజాదరణ పొందిన 'క్యోంకి సాస్ భీ కభీ బహూ థీ' సీరియల్ సిరీస్‌లో ప్రధాన పాత్రలో కనిపించే స్మృతి ఇరానీతో కలిసి మైక్రోసాఫ్ట్ సహ స్థాపకుడు బిల్ గేట్స్ కలిసి నటించబోతున్నారు.స్మృతి ఇరానీ, బిల్ గేట్స్ మధ్య సీరియల్‌లో జరగబోయే వీడియో కాల్ సన్నివేశం గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో చిత్రీకరించబడింది. ఇది కేవలం కథానూబంధం కాదు, సమాజానికి ఉపయోగకరమైన సందేశం చేరవేయాలన్న ప్రయత్నం.

బిల్ గేట్స్ ఫౌండేషన్ భారతదేశంలో ప్రజా ఆరోగ్య కార్యక్రమాలకు భిన్న మార్గాల్లో సహకరిస్తోంది. ఆయన సీరియల్‌లో భాగమవడం ఈ సామాజిక బాధ్యతల విస్తరణగా భావించవచ్చు. వినోదం అనే ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రజా ఆరోగ్యం వంటి కీలక అంశానికి సానుకూల దృష్టిని ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం.సాధారణంగా బిజినెస్ లేదా టెక్నాలజీ రంగం వ్యక్తులు టీవీ సీరియల్స్‌లో కనిపించడం చాలా అరుదు. ఈ ప్రసారం తర్వాత క్యాంపెయిన్‌ల రూపంలో మరిన్ని సామాజిక అంశాలను టెలివిజన్ కంటెంట్‌లో అనుసంధానం చేసే అవకాశాలు పెరగవచ్చు. చిన్న తెరపై ఈ కొత్త మేళవింపు ప్రేక్షకుల్లో చర్చనీయాంశంగా నిలవడం ఖాయం.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉపాధి కూలీల సేవలు

ఖమ్మం, అక్టోబర్ 24 (భారత శక్తి)
తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి చేపట్టే పనులను గుర్తించే ప్రక్రియ ముమ్మరమైంది. ఈ లక్ష్యంగా అక్టోబర్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలను నిర్వహిస్తున్నారు. ఈ పనుల గుర్తింపు ప్రక్రియను నవంబర్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులు ప్రణాళిక రూపొందించారు. వాస్తవానికి.. ఈ గ్రామసభలను ఈ నెల 2వ తేదీ నుంచే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ.. ఆ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల సాధ్యం కాలేదు. తాజాగా.. అధికారులు సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారం గ్రామసభలు జరుగుతున్నాయి. గ్రామాలలో జాబ్‌కార్డులు కలిగిన కూలీల సంఖ్యకు అనుగుణంగా పనులను గుర్తిస్తారు. ఉపాధి పథకం కింద సాధారణంగా 250 రకాల పనులు నిర్వహించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల వంటి కొన్ని ప్రాంతాలలో 39 రకాల పనులు చేసేందుకే అనుమతి ఉందని అధికారులు తెలిపారు. ఈ గుర్తించిన పనులకు ప్రజాభిప్రాయంప్రకారం ఆమోదం తీసుకుంటారు. ఆ తరువాత.. ఈ ప్రతిపాదనలను మండల పరిషత్తుకు, ఆపై జిల్లా స్థాయి అధికారులకు పంపి తుది ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఇప్పటికే గుర్తించిన పనులను 2026 మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయాలి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్తగా గుర్తించిన పనులను మొదలు పెట్టాల్సి ఉంటుంది. ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా పక్కా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఏపీడీ రవి పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కూడా ఉపాధి హామీ కూలీల సేవలను వినియోగించుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మేలు జరగటమే కాకుండా.. నిర్మాణాలు కూడా వేగంగా ఊపందుకునే అవకాశం ఉంది. ఉపాధి హామీ పథకం కింద సాధారణంగా నీటి కుంటలు, పూడికతీత పిచ్చి మొక్కల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్మాణం , పశువుల పాకలు, పంచాయతీ నర్సరీల్లో మొక్కల పెంపకం, పండ్ల తోటల పెంపకం , పశుగ్రాసం పెంపకం , నీటి మళ్లింపు కాలువలు , సీసీ రహదారులు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వంటి పనులు చేపడతారు. రైతులు, కూలీలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యమిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

==================

# రైతులకు కూలీ కష్టాలు

అదిలాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి)
పత్తిని ఏరేందుకు కూలీలు దొరక్క రైతులకు తిప్పలు తప్పడం లేదు. అనేక మంది కూలీలు వ్యవసాయ పనులకు దూ రం కావడం... ఇతర పనుల్లో నిమగ్నం కావ డం వంటి సమస్య రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది. చాలామంది ఎవరి పొలంలో వారే పనులు చేసుకోవడంతో పత్తి తీసేందుకు పల్లెల్లో కూలీలు దొరకని పరిస్థితి కని పిస్తోంది. ఫలితంగా కూలీల కోసం ఆదిలాబాద్ జిల్లా రైతులు పొరుగున ఉన్న మహా రాష్ట్రకు



పరుగులు పెడుతున్నారు. అక్కడి కూలీ ధర కంటే అధికంగా చెల్లిస్తామని చెపు తూ ఇక్కడకు తీసుకొస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో రవాణా చార్జీలు సైతం రైతు లే భరిస్తున్నారు. ఈ ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10.66 లక్షల ఎకరాల్లో రైతులు పంట సాగు చేస్తున్నారు. తాజాగా పత్తి పగిలి ఏరేందుకు సిద్ధంగా ఉండటం.. స్థానికంగా కూలీలు దొరక్కపోవడంతో ఉమ్మడి జిల్లాకు చెందిన అనేక మంది రైతులు పొరుగు రాష్ట్రానికి పరుగులు తీస్తున్నారు. సరిహద్దు గ్రామాలతో పాటు కొంత కిన్వాట్, బొందిడి, మాం డ్వి, బోరి ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. కిలో పత్తి తీసేందుకు రూ.10 చెల్లించడంతో పాటు వారు స్థానికంగా కొన్ని రోజుల పాటు నివసించేందుకు నివాసాలు ఏర్పాటు చేయడం.. రేషన్ బియ్యం సైతం సమకూర్చడం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మరికొన్ని పల్లెలకు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి రోజువారీగా ఆటో చార్జీలు చెల్లిస్తూ కూలీలను తీసుకొస్తున్నారు. వీరితో పాటు ఆదిలాబాద్ వంటి పట్టణాల నుంచి సైతం వందల సం ఖ్యలో పత్తి తీసేందుకు పల్లెలకు వెళ్తున్నారు. ఏటా ఎదురవుతున్న కూలీల కొరత రైతులకు ఆర్థిక భారాన్ని తెచ్చి పెడుతోంది. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ పత్తికి మద్దతు ధర రూ.8,110 చెల్లించడం, తేమ శాతం కారణంగా మార్కెట్‌లో ధరలో భారీగా కోత పడుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. మరోపక్క ఎరువులు, విత్తనాల ధరలు పెరగడంతో పాటు పంట పెట్టుబడి భారీగా పెరిగిపోవడం, వర్షాలతో దిగుబడి లేక మార్కెట్లో సరైన ధర రాక పోవ డంతో తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నారు. పత్తి తీయడంతో పాటు కలుపు తీయడం, రసాయన ఎరువులు పిచికారి చేయడం తదితర పనులు చేయించేందుకు సైతం కూలీలకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇటీవల కలెక్టరేట్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశం లో రైతులు పత్తి సాగులో ఎదుర వుతున్న కష్టాలను అధికారుల ఎదుట ఏకరువు పెట్టారు. కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా లో అధికమంది రైతులు పత్తి పంటను నమ్ముకొని నష్టాలను భరిస్తున్నారు.

పది ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నాను. కానీ అధిక వర్షాల కారణంగా పూత రాలిపోవడంతో పాటు పత్తి కాయలు మురిగిపోయి నష్టం జరిగింది. మిగిలిన పత్తి కాయలు పగిలి పంట చేతికి వస్తున్న సమయంలో పత్తి ఏరడానికి కూలీల కొరత అధికంగా ఉంది. కిలో పది రూపాయల చొప్పున ఏరిపిద్దామన్న స్థానికంగా కూలీలు దొరకడం లేదు. గత్యంతరం లేని పరిస్థితి లో పొరుగు రాష్ట్రం నుంచి కూలీలను తీసుకురావాల్సి వస్తోంది.

# మరింత బలపడనున్న త్రివిధ దళాలు



న్యూఢిల్లీఅక్టోబర్ 24 (భారత శక్తి)
భారత సైన్యం , నౌకాదళం, వైమానిక దళాల కోసం దాదాపు రూ.79 వేల కోట్ల విలువైన కీలక రక్షణ కొనుగోళ్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోలు మండలి ఆమోదం తెలిపింది. తొలి దశ ఆమోదంతో.. దేశ రక్షణ సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి. ఇండియన్ నేవీకి ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు, సముద్రపు దొంగల నిరోధక పాత్రల కోసం 30ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు వంటి వాటి కొనుగోలుకు ఆమోదం లభించింది. ఇక ఇండియన్ ఆర్మీ కోసం.. నాగ్ క్షిపణి వ్యవస్థ ఎంకే-ఎఎ, నిరంతర ఎలక్ట్రానిక్ నిఘా కోసం జీబీఎమ్ఈఎస్, లాజిస్టిక్ మద్దతు కోసం హెచ్ఎంవీల కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కోసం సీఎల్ఆర్‌టీఎస్, సీఎల్ఆర్‌డీఎస్ వంటి అత్యాధునిక వ్యవస్థల కొనుగోళ్లకు ఆమోదం లభించింది. భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్ సామర్థ్యాలను పెంచడానికి అనేక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు కొనుగోలు చేయడంతో నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ త్రివిధ దళాలతో కలిసి ఆపరేషన్లు చేపట్టగలుగుతుంది. శాంతి పరిరక్షణ, మానవతా సహాయం, విపత్తు ఉపశమనం వంటి మిషన్లలో కూడా ఈ ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు కీలకం కానున్నాయి. ఇక 30 ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్ సముద్రంలో తక్కువ తీవ్రత గల ఆపరేషన్లు, సముద్రపు దొంగల నిరోధక పాత్రలలో నౌకాదళం, కోస్ట్ గార్డ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచనున్నాయి. డీఆర్‌డీఓకు చెందిన నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ దేశీయంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు.. సంప్రదాయ, అణు, మిడ్జెట్ జలాంతర్గాములను లక్ష్యంగా చేసుకోగలవు. 76 ఎంఎం సూపర్ రాపిడ్ గన్ మౌంట్ కోసం ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్, స్మార్ట్ మందుగుండు సామగ్రి కొనుగోలుకు కూడా ఆమోదం లభించింది. సైన్యం కోసం భూతల యుద్ధ సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కొనుగోళ్లు సహాయపడనున్నాయి. ట్రాక్డ్ వెర్షన్ అయిన నాగ్ క్షిపణి వ్యవస్థ ఎంకే-ఎఎ కొనుగోలుతో శత్రు యుద్ధ వాహనాలు, బంకర్లు, ఇతర రక్షణ కట్టడాలను సమర్థవంతంగా నియంత్రించే సామర్థ్యం భారత సైన్యానికి లభిస్తుంది. గ్రౌండ్ బేస్డ్ మొబైల్ ఈఎల్ఐఎన్‌టీ ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ శత్రువుల ఎమిటర్‌ల నుంచి నిరంతర నిఘా సమాచారాన్ని సేకరించి అందిస్తుంది.

మెటీరియల్ హ్యాండ్లింగ్ క్రేన్‌తో కూడిన ఈ హై మొబిలిటీ వెహికల్స్ వివిధ భౌగోళిక ప్రాంతాల్లో సైన్యానికి లాజిస్టిక్ మద్దతును గణనీయంగా మెరుగుపరుస్తాయి. భారత వైమానిక దళం కోసం కొలాబరేటివ్ లాంగ్ రేంజ్ టార్గెట్ సాచురేషన్/డిస్ట్రక్షన్ సిస్టమ్ ప్రతిపాదనకు రక్షణ శాఖ ఆమోదం కల్పించింది. ఈ వ్యవస్థ స్వతంత్రంగా టేకాఫ్, ల్యాండింగ్, నావిగేటింగ్, లక్ష్యాన్ని గుర్తించడం, మిషన్ ఏరియాలో పేలోడ్‌ను అందించడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటుంది.

# కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 24: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్వాటిపై ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు.

# ఆపదలో ఉన్న వారికి రక్తం దానం చేసిన కిశోర్
## రక్తదానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (భారత శక్తి): బైంసా పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రిలో పాల్సీ గ్రామానికి చెందిన ఆనంద భర్త పేరు శ్రీనివాస్. గర్భవతి మహిళకు రక్తము అవసరం ఉందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు పద్మావతి తెలిపారు. దీంతో ఫోన్ చేసిన వెంటనే స్పందించి బ్లడ్ డోనర్స్ గ్రూపులో పోస్ట్ చేసిన వెంటనే కిశోర్ స్పందించి వెంటనే బ్లడ్ బ్యాంక్ రక్త నిధికి వచ్చి తన అమూల్యమైన బి పాజిటివ్ రక్తం దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. ఆపదలో ఉన్న వారికి రక్తం ఇచ్చిన దాత కిశోర్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు 16 సార్లు రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఇ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ఆనంద్ మరియు శ్రీనివాస్ ,సురేష్ తదితరులు పాల్గొనారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసమే (టీఎస్ జెఏ) పోరాడుతుంది:రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 24:
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసమే టీఎస్ పోరాడుతుందని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ లో నూతనంగా చేరిన వారికి సభ్యత్వం అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరూ యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగాతమ సమస్య ల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్, సూర్యాపేట నియోజకవర్గ సలహాదారులు బచ్చలకూరి వెంకన్న, నాయకులు దేశ గాని వెంకట్ గౌడ్, యా తాకుల మధుసూదన్, చందుపట్ల శ్రీకాంత్, చివేముల మండల అధ్యక్షుడు కుంచం రాంబాబు, నూతనంగా అసోసియేషన్ లో చేరిన ఎంఏ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేస్తున్న కల్తీ కల్లు



నిజామాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి)
కల్తీ కల్లు కాటేస్తుంది. కల్తీ కల్లు కు ప్రాణాలు హరి మంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో పలు సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో కల్తీ కల్లు కు బానిస గా మారి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్తీ కల్లు తాగుదామని వెళ్తే కాటికి పంపేశారు..కల్తీ కల్లు లో ఏమేం కలుపుతున్నారో తెలుసా..! కల్తీ కల్లు ప్రాణాలు తీస్తుందని తెలిసినా.. చాలా మంది దానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండ టంతో కల్లు కాంపౌండ్లలోకి వెళ్లి ఆ కల్తీ కల్లు, రసాయనాలు కలిపిన కల్లు తాగి.. ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. కల్తీ కల్లు తాగి ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు. సహజంగా చెట్ల నుంచి వచ్చే కల్లులో రసాయనాలు, నీళ్లు, ఇతర పదార్థాలు కలిపి భారీ మొత్తం లో తయారు చేసి కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇలాంటి కల్లు తాగడం వల్ల అవయవాలు పనిచేయకుండా పోయి ప్రాణాంతకంగా మారుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. కేవలం మత్తు కోసమే కాకుండా.. కల్లులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని చెబుతూ ఉంటారు. అందుకే ఊర్లలో కల్లు తాగడం అనేది పెద్ద సమస్యగా, వింతగా చూడరు. కానీ పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి స్వచ్ఛమైన కల్లు దొరకడం చాలా కష్టం. కల్లులో రసాయనాలు, ఇంకా వేరే వేరే పదార్థాలు కలిపి.. కల్తీ చేసి.. కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణ ప్రజల ప్రాణాలపైకి తీసుకువస్తోంది. కల్తీ కల్లు తాగి.. అస్వస్థతకు గురి కావడం, దానికి అలవాటై అనారోగ్యం పాలు కావడం, చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కల్తీ కల్లు తాగి చనిపోయిన సంఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి.. అధికారులు హడావుడి చేసినా.. పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు. కల్తీ కల్లులో కలిపే రసాయనాలు మనుషుల మరణానికి దారితీస్తాయి. లేదా దీర్ఘకాలికంగా శరీరంలోని అవయవాలను పూర్తిగా దెబ్బతీసి మృతికి కారణం అవుతున్నాయి. కల్తీ కల్లు తాగడం వల్ల మనుషులకు చాలా దుష్ప్రభావాలు ఉంటాయి. కొందరికి వెంటనే మరికొందరికి దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కల్తీ కళ్ళు సేవించి 19 ఏళ్ల యువకుడు మృతి తాజాగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డిపేట మండలంలో, జరుగుతున్న కల్తీ కళ్ళు విషయం వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటన మరోసారి.. చర్చకు దారితీసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామానికి చెందిన ధ్యాకమొల్ల,కుమార్ అనే 19 సంవత్సరాలు యువకుడు కూలి పని చేసుకుంటూ కల్తీ కల్లు సేవించడం వల్లే మృతుడి చావుకి కారణమని పరిసర ప్రాంతంలోని ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యానికి బానిసై,కల్తీ కల్లు తాగి కుటుంబ సభ్యులను తరుచూ బాధపెట్టేవాడు. మృతిడికి,పెళ్లి కాలేదు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను విమర్శించే స్థాయి గాదరి కిషోర్ కు లేదు

పెగడపల్లి (ధర్మపురి): అక్టోబర్ 24 (భారత శక్తి)
తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ను విమర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు లేదని పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల ఎస్సీ సెల్ నాయకులు విమర్శించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు నిరసన వ్యక్తం చేసి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పై బుధవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వాఖ్యలను నిరసిస్తూ ఎస్సీ సెల్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు శవయాత్ర నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమం జరుగుతున్న సమయంలో ఆంధ్ర నాయకుల సంకలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరాడని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ... ఆంధ్ర నాయకులకు కాంట్రాక్టులు ఇచ్చి కమిషన్ల కోసం సంక నాకింది మీ నాయకుడు కేసీఆర్ కాదా అంటూ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయకుండా మోసం చేసినప్పుడు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసినప్పుడు, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని మోసం చేసినప్పుడు, దళిత బంధు పేరిట దగా చేసినప్పుడు, మీ ఆత్మ గౌరవం ఏమైందని అంటూ గాదరి కిషోర్ చేసిన వాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు దిష్టి బొమ్మతో శవయాత్ర చేపట్టి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఏఎంసి గొల్లపల్లి మాజీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నంచర్ల పిఏసిఎస్ మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మి నారాయణ, మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ-తిరుపతి, నంచర్ల మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, మాజీ సర్పంచ్ రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బొడ్డు రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు దీకొండ మహేందర్, నాంపెల్లి దుర్గాప్రసాద్, బొమ్మేన దయాకర్, బాలే అంజయ్య, మొదుంపెల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

==============================

# కర్నూలు బస్సు ప్రమాదం.

ప్రయాణికుల పూర్తి జాబితా ఇది...! •
కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో తాజా సమాచారం ప్రకారం 11 మంది మృతదేహాలను ఇప్పటి వరకు వెలికితీశారు. మరికొందరి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది. అయితే, ప్రమాదానికి గురైన బస్సులో ప్రయాణిస్తున్న వారి జాబితా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ బస్సులో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27), కీర్తి(30), పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు (48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహ్ (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41) రమేష్(30) అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22), మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24), అన్డోజ్ నవీన్‌కుమార్ (26), ప్రశాంత్ (32), ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్ (25), వేణు గుండ (33), చరిత్ (21), చందన మంగ (23), సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయసూర్య(24), హారిక (30), శ్రీహర్ష (24), శివ (24), శ్రీనివాస రెడ్డి (40), సుబ్రహ్మణ్యం (26), కె.అశోక్ (27), ఎం.జి.రామారెడ్డి (50), ఉమాపతి (32), అమృత్ కుమార్ (18), వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నారు. కా?గా, బస్సు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను బ్రేక్ చేసి మృత్యుంజయులుగా బయటపడిన వారిలో జయసూర్య, రామిరెడ్డి, అకీరా, వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్ కుమార్, అఖిల్, జస్మిత, రమేశ్, సుబ్రమణ్యం ఉన్నారు. అయితే, ఫోరెన్సిక్ నిపుణులు డెడ్‌బాడీల శాంపిల్స్ సేకరించి ఆఔం టెస్టులు చేశాకే.. మృతుల వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించే అవకాశం ఉంది.

# ప్రయాణీకుల తిరుగు ప్రయాణాన్ని సులభతరం చేయడానికి రైల్వే సన్నాహాలు

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24:
తిరుగు ప్రయాణ ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడానికి హోల్డింగ్ ప్రాంతాలు, ప్రధాన స్టేషన్లలో పెద్ద సంఖ్యలో టికెట్ కౌంటర్లు అందించ బడుతున్నాయి.
దేశవ్యాప్తంగా 12,000 కి పైగా ప్రత్యేక రైళ్లను నడపడం ద్వారా భారతీయ రైల్వే ప్రయాణీకులకు పండుగ ప్రయాణాన్ని సులభతరం చేస్తోంది. భారీ పండుగ రద్దీని నిర్వహించడానికి, న్యూఢిల్లీ, ఆనంద్ వంటి ప్రధాన స్టేషన్లలో అన్ని ప్రయాణీకుల సౌకర్యాలతో కూడిన హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. విహార్ టెర్మినల్, ఉధ్నా , పూణే , ముంబై, బెంగళూరు మరియు ఇతర ప్రాంతాలలో . రైల్వే సిబ్బంది ప్రయాణీకులకు మార్గనిర్దేశం చేయడానికి, శాంతిభద్రతలను కాపాడటానికి మరియు ప్రతి ఒక్కరూ తమ ప్రియమైనవారితో పండుగలను జరుపుకోవడానికి సురక్షితంగా ఇంటికి చేరుకునేలా చూసుకోవడానికి 24 గంటలూ పనిచేస్తున్నారు.
ఇప్పుడు ఛత్ తర్వాత ప్రయాణీకుల సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన తిరుగు ప్రయాణం కోసం రైల్వే సిద్ధమవుతోంది. పూజా ఉత్సవాలు. పండుగ సీజన్ తర్వాత తమ కార్యాలయాలకు తిరిగి వచ్చే ప్రయాణీకులను సులభతరం చేయడానికి అక్టోబర్ 28 నుండి నవంబర్ వరకు 6181 ప్రత్యేక రైళ్లను ప్రకటించారు .
పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ప్రస్తుత సేవలకు అదనపు కోచ్‌లను కూడా జత చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రయాణీకుల రాకపోకలను నిర్వహించడానికి మరియు రైలు బయలుదేరే ముందు సౌకర్యవంతమైన వేచి ఉండే సౌకర్యాలను అందించడానికి ప్రధాన స్టేషన్లలో వాతావరణ నిరోధక హోల్డింగ్ ప్రాంతాలను సృష్టిస్తున్నారు. హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్న కొన్ని స్టేషన్లలో బీహార్‌లోని పాట్నా , దానాపూర్ , రాజేంద్ర నగర్ టెర్మినల్, సహర్సా , దర్భంగా , ముజఫర్‌పూర్ , గయా, సమస్తిపూర్ , బరౌని మొదలైనవి మరియు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, బల్లియా మరియు బనారస్ ఉన్నాయి. ప్రయాణీకులకు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేయడానికి వీటితో పాటు అదనపు ఆటోమేటిక్ టిక్ ఎట్ వెండింగ్ మెషీను, ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్లు మరియు మొబైల్ అన్ రిజర్వ్డ్ టికెటింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి .
సజావుగా కార్యకలాపాలు నిర్వహించడానికి, భద్రత మరియు నియంత్రణ కోసం రైల్వే రక్షణ దళం తగినంత సంఖ్యలో మోహరించబడింది. ప్రయాణీకుల సహాయ బూత్‌లు, సమాచార కౌంటర్లు, క్యూ నిర్వహణ వ్యవస్థలు మరియు ప్రజా ప్రకటన వ్యవస్థలను బలోపేతం చేశారు. అన్ని ప్రధాన స్టేషన్లలో శుభ్రత, లైటింగ్ మరియు పారిశుద్ధ్య సౌకర్యాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు . రైల్వే బోర్డు, జోనల్ మరియు డివిజనల్ స్థాయిలలో అంకితమైన యుద్ధ గదులు కార్యకలాపాలను పర్యవేక్షించడానికి మరియు సమన్వయం చేయడానికి, ఏవైనా ప్రయాణీకుల అవసరాలకు నిజ-సమయ ప్రతిస్పందనలను నిర్ధారించడానికి 24 గంటలూ పనిచేస్తున్నాయి.
పాట్నా, ముజఫర్‌పూర్ , దర్భంగా , గయ, సహర్సా వంటి స్టేషన్లలో ప్రయాణీకుల ఆరోగ్య అత్యవసర పరిస్థితులను పరిష్కరించడానికి 24 X 7 వైద్య బూత్‌లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంతో, తక్షణ వైద్య సహాయం మరియు భద్రతా నిర్వహణను నిర్ధారించడానికి అగ్నిమాపక దళం మరియు అంబులెన్స్ సేవలు కూడా సిద్ధంగా ఉంచబడ్డాయి.భారతీయ రైల్వేలు అన్ని ప్రయాణీకులకు సురక్షితమైన, నమ్మదగిన మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాయి మరియు ఈ పండుగ సీజన్‌లో దేశానికి అంకితభావం మరియు శ్రద్ధతో సేవ చేస్తూనే ఉన్నాయి.

# భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలి
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (భారత శక్తి): భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.%ూ% పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో విద్యార్థినిపై లైంగిక వేధింపులు ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (భారత శక్తి): బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఓ విద్యార్థినిపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగుచూసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాలకు వెళ్లి విచారణ జరిపారు. అనంతరం వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు శుక్రవారం నిందిత ఉపాధ్యాయుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.సంఘటన జరిగి వారం రోజులు గడిచినా, సంబంధిత జిల్లా విద్యాధికారి (నిద్రమత్తులో) ఎందుకు ఇంత నిరక్షంగా వయసున్నారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.మరియు మండల ఎంఈఓ మైసాజీ ఈ విషయంపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా కుబీర్ మండలంలోని పల్సి పాఠశాల అదేవిధంగా నరసాపూర్ జి. ఉన్నత పాఠశాలలో జరిగిన ఘటన మరొక ముందే. ఇలాంటి ఘటనలు జరుగుతున్న జిల్లా ఉన్నత అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు? విద్యార్థుల భద్రత పట్ల అధికారులు నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు.

# ప్రాథమిక పాఠశాల పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలి
## ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24:డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలతో జిల్లాలో ప్రాథమిక పాఠశాల తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ అన్నారు. శు క్రవారం జిల్లా కలెక్టరేట్ విద్యాశాఖ అధికారి అశోక్ కు కార్యాలయంలో ప్రాథమిక పాఠశాల పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పరివేక్షణ బృందంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు మోడల్ అధికారులుగా, ఇద్దరు ఎస్జిటిలు సభ్యులుగా ఉంటారని తెలిపారు. దీంతోపాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస రావు, రామయ్య, అంజయ్య, వీరా రెడ్డి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 26న జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు



కరీంనగర్అ,క్టోబర్ 24(భారతశక్తి ప్రతినిధి):ఈ నెల 26న కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తామని అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్, ప్రతినిధులు ఇ.రమేష్, జగదీశ్వర చారి లతో కలిసి అల్ఫోర్స్ అధినేత, సైక్లింగ్ అసోసియాన్ జిల్లా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సైక్లింగ్ చేయడంతో ఆరోగ్యానికి లాభాలు చేకూరుతాయని ప్రధానంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని చెప్పారు. ఎలాంటి కార్యక్రమాలను హుషారుగా నిర్వర్తించవచ్చని చెప్పారు. సైక్లింగ్ ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ లో వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈనెల 26వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ లో అండర్-14, అండర్-17, అండర్-19, అండర్-21 మరియు 21 సంవత్సరాలు పైగా బాలబాలికలకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నవంబర్ 1, 2 తేదీలలో యాదాద్రి భువనగిరి లోని హామిటాస్ పాఠశాలలో రంగారెడ్డి సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడే అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. పోటీలలో పాల్గొనేవారు సైకిల్ తో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని రావాలని వారు చెప్పారు. మరిన్ని వివరాలకు 9032762247 నందు సంప్రదించగలనని చెప్పారు.
ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా జట్టుకు ఎంపికై మన కరీంనగర్ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు.

# జాగృతిలో చేరిన ఉద్యమకారులు ఈనెల 25నుంచి జాగృతి జనంబాట కవిత

**కరీంనగర్, అక్టోబర్ 24(భారతశక్తి ప్రతినిధి):**జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడానికి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు చేరారు. పార్టీలో చేరిన వారికి జాగృతి అధ్యక్షురాలు కవిత కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. జాగృతి చేరిన వారు ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకుడు పెండ్యాల మహేష్, తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ బుడిద పర్శారం గౌడ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంటి శ్రీనివాస్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు దెబ్బటి సూర్య, పెరుమండ్ల అభిషేక్, కరీంనగర్ బ్యూటీ అసోసియేషన్ సభ్యులు కోండ్ర శోభరాణి, మౌనిక, తదితరులు చేరినారు. అనంతరం కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన ఉద్యమ కారులను అనుకున్నంత మేరకు న్యాయం చేయలేక పోయాయని అన్నారు రానున్న రోజులలో సామాజిక తెలంగాణ ఉద్యమకారును కాపాడుకుంటం అని అన్నారు.




ఈనెల 25 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి జనం బాటకు శ్రీకారం చుట్టామన్నారు. కరీంనగర్ జిల్లాలో జనం బాట మొదలవుతుంది, ఈ కార్యక్రమాన్ని జాగృతి నాయకులను ప్రజలు మేధావులును ఉద్యోగ నిరుద్యోగులను, వ్యాపార వర్గాలను, డాలర్లను ఇంజనీర్లను, అడ్వకేట్స్ లను పెద్దఎత్తున భాగస్వామ్యం చెయ్యాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జాగృతి ఆరోగ్య విభాగం అధ్యక్షుడు మేకల తిరుపతి, రూప, విజయ, కొత్తురి రఘు, శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, లతో పాటు పలువురు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# చిప్ డిజైన్, తయారీలో అపార అవకాశాలు 2030 నాటి 1.15 లక్షల కొత్త ఉద్యోగాలకు అవకాశం:సంజీవ్ కుమార్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24:
జాతీయ 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో చిప్ డిజైన్, తయారీపై గణనీయంగా దృష్టి సారించిన నేపథ్యంలో, మనదేశంలో సెమీకండక్టర్ నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని మైక్రోచిప్ ఇండియా సీనియర్ టెక్నికల్ స్టాఫ్ ఆర్. సంజీవ్ కుమార్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం 'వీఎల్ఎస్ఐ కెరీర్లు: మార్గాలు, నైపుణ్యాలు, సెమీకండక్టర్ యుగంలో అవకాశాలు' అనే అంశంపై గురువారం నైపుణ్యోపన్యాసాన్ని ఏర్పాటు చేసింది. పరిశ్రమ నిపుణుడి హోదాలో పాల్గొన్న సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, వీఎల్ఎస్ఐలో విజయవంతమైన కెరీర్ ను నిర్మించడానికి ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన అవశ్యమని చెప్పారు. ఒక అంచనా ప్రకారం, 2030 నాటికి ఈ రంగంలో 1.15 లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలున్నట్టు ఆయన వెల్లడించారు. వీఎల్ఎస్ఐ పరిశ్రమలో ఫ్రంట్-ఎండ్ డిజిటల్ డిజైన్, బ్యాక్-ఎండ్ లేదా ఫిజికల్ డిజైన్, అనలాగ్ అండ్ మిక్స్ డ్-సిగ్నల్ డిజైన్, ఆర్ఎఫ్ అండ్ వైర్ లెస్, మెమరీ అండ్ డివైజెస్, ఈడీఏ లేదా మెథడాలజీ, ఎమర్జింగ్ సిస్టమ్ అప్లికేషన్స్ వంటి కీలకమైన కెరీర్ మార్గాలను ఆయన వివరించారు. స్వీయ-అభ్యాసం, ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా అనుభవాన్ని గడించడం, ఎన్ పీ టెల్ వంటి ఆన్ లైన్ కోర్సులు, ఐ ట్రిపుల్ ఈ, ఇతర ప్రముఖ జర్నల్స్ నుంచి పరిశోధన సాహిత్యంతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సంజీవ్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ సీహెచ్.సుమంత్ కుమార్, ఎం.నరేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి: పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్, అక్టోబర్ 24(భారతశక్తి ప్రతినిధి):డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిపి గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలి, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు.మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్



సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సుడా చైర్మన్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, భవిష్యత్తును అంధాకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డి ఐ ఓ బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తుల నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24:
సంగారెడ్డి పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు శుక్రవారం బీహెచ్ఈఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు.ఈ పవిత్ర యాత్రకు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరై జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుని ఆధ్యాత్మిక ప్రస్థానంలో ఒక అత్యంత ముఖ్యమైన దశ. ఇది మనసుకు మానసిక ప్రశాంతతను, ఆత్మకు ఏకాగ్రతను ప్రసాదించి, భక్తి భావాన్ని మరింతగా బలపరుస్తుంది. అయ్యప్ప స్వామి ఉపదేశించే నియమం, నిష్ఠ, నియంత్రణ మన జీవన విధానంలో సాత్వికతను నింపుతాయి. ఈ యాత్ర భక్తుల్లో సేవాభావం, సహనశీలత, ఆత్మనిగ్రహం వంటి విలువలను పెంపొందించే ఒక దివ్యమైన అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొని, స్వామి సన్నిధి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో వాతావరణం భక్తి భావంతో నిండిపోయింది.

# భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ దేగం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24. (భారత శక్తి):భైంసా సబ్ కలెక్టర్ అజ్మేర సంకేత్ కుమార్, %ూూూ% భైంసా మండలంలోని దేగం గ్రామాన్ని సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ హౌసింగ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు %వీణూ%, భైంసా, హౌసింగ్ శాఖ %ణజు,ాజు% లు పాల్గొన్నారు.ఇళ్ళ నిర్మాణం నాణ్యత, నిర్మాణ వేగం మరియు లబ్ధిదారుల సమస్యలను సబ్ కలెక్టర్ సమీక్షించారు. పనుల పురోగతిని వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజలకు ప్రభుత్వం అందించే గృహ పథకాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. దేగం గ్రామ ప్రజలు సబ్ కలెక్టర్ పర్యటనతో సంతోషం వ్యక్తం చేశారు.

# పంట నిలువ సామర్థ్యం పెంపొందించే శిక్షణా కార్యక్రమ నిర్వహణ

కడప, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24:
జిల్లా వ్యవసాయ అధికారి, వై.ఎస్.ఆర్ కడప జిల్లా వారు జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారులకు "జాతీయ ఆహార భద్రత మరియు పోషణమిషన్" ద్వార పప్పు దినుసులు మరియు చిరు ధాన్యాల నందు "పంట నిలువ సామర్థ్యం పెంపొందించే శిక్షణా" కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది.
ఈ శిక్షణా కార్యక్రమం నందు జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీ బి. చంద్ర నాయక్ గారు "జాతీయ ఆహారభద్రత మరియు పోషణ మిషన్" పథకము మండల మరియు గ్రామా స్థాయిలో అమలు చేయు విధి విధానాల గురించి వ్యవసాయ అధికారులకు తెలియచేయటం జరిగినది అంతే కాకుండా రైతులు పండించిన పప్పు పంటలను నాణ్యత లోపించకుండా నిలువ ఉంచుకునే పద్ధతుల వ్యవసాయ అధికారులకు వివరించటం జరిగినది. ఈ విషయాలను రైతులకు తెలియజేయమని వ్యవసాయ దినుసులు మరియు చిరుధాన్యాల అధికారులను ఆదేశించటం జరిగినది.
గురించి ఈ శిక్షణా కార్యక్రమం అనంతరం, జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీ బి. చంద్ర నాయక్ మాట్లాడుతూ,రబీ 2025 – 26 సీజన్కు గాను 25 శాతం సబ్సిడీ నందు శనగ విత్తనాల పంపిణి 26.10.2025వ తేది నుంచి 28.10.2025వ తేది వరకు అనగా 03 రోజులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయవలెనని, అదే సమయంలో %ు=% కోడ్ పద్ధతి ద్వార మాత్రమే రైతులు డబ్బులు చెల్లించవలసినదిగా ఆదేశాలు ఇవ్వటం జరిగినది, రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తైన పిమ్మట శనగల పంపిణి చెపట్టవలసినదిగా వ్యవసాయ అధికారులకు సూచనలు ఇవ్వటం జరిగినది.కావున జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీ బి. చంద్ర నాయక్ గారు మాట్లాడుతూ 26.10.2025వ తేదీ నుంచి ప్రారంభమవు శనగ విత్తనాల నమోదును ప్రతి రైతు వినియోగించుకొని సబ్సిడీ నందు విత్తనాలు తీసుకోవలసినదిగా కోరడమైనది.
అనంతరం, జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీ బి. చంద్ర నాయక్ గారు జిల్లాలోని ప్రతి రైతు సేవ కేంద్రం సిబ్బందికి "మంత్రా %వీఖీ% 110" బయోమెట్రిక్ పరికరాలను పంపిణీ చేయటం జరిగినది. రైతు సేవ కేంద్ర సిబ్బంది అందరూ వివిధ పథకాలకు సంబందించిన %వ-ఎఎెెెె% ప్రక్రియను ఈ పరికరాలను ఉపయోగించి రైతులకు సేవ చేయాలని వై.ఎస్.ఆర్ కడప జిల్లా వ్యవసాయ అధికారి,
ఆదేశించారు.

## కారాగారాన్ని పరిశీలించిన సివిల్ జడ్జ్ జిల్లా



కరీంనగర్, అక్టోబర్ 24(భారతశక్తి ప్రతినిధి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ జిల్లా కారాగారాన్ని సందర్శించి ఖైదీలకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డబ్బుపై వ్యామోహంతో గంజాయి సేవించిన, అమ్మిన, కలిగి ఉన్న కఠినమైన శిక్షలు కలవని, నేరాలు అలవాటు చేసుకోకూడదని, తెలియజేశారు విచారణ ఖైదీలు జిల్లా కారాగారాన్ని ఒక పరివర్తన కేంద్రంగా భావించాలని, కారాగారంలో గడిపిన కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి బయటకు వెళ్లిన తర్వాత క్షనికావేశానికి లోను కాకుండా ఉండాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జైలరు శ్రీనివాస్, సబ్ జైలర్ రమేష్ నాయక్ తో పాటు కారాగార సిబ్బంది, పాల్గొన్నారు.

## నెలవారీ వాయిదాల మొత్తం వివరాలను వివరించే పోస్టర్ ఆవిష్కరణ



కడప,అక్టోబర్ 24(భారత శక్తి): కడప జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి అదితి సింగ్ గారు, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి రాజ్యలక్ష్మి తో కలిసి స్త్రీ నిధి రుణాల మంజూరు మొత్తాలు మరియు చెల్లింపును నెలవారీ వాయిదాల మొత్తం వివరాలను వివరించే పోస్టర్‌ను స్వయం సహాయక సంఘ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించు క్రమంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీణా వేంకటేశ్వర ప్రసాద్, అదనపు పథక సంచాలకులు మరియు శ్రీ కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, స్త్రీనిధి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులలో అవగాహన పెంచడానికి స్త్రీ నిధి రుణ మంజూరు మరియు చెల్లింపులకు సంబంధించిన ముఖ్య అంశాలను చర్చించడం జరిగింది.

## భారీ వర్షాల నేపథ్యంలో.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్



కడప, అక్టోబర్ 24(భారత శక్తి) : రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గత్తుల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందు బాటులో ఉండాలని ఆదేశించారు.వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను అందుబాటులో ఉండాలని.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో అత్యవసర సహాయ సమాచార నిమిత్తం 08562 - 246344 కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ లేదా ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయానికి కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సూచించారు.

## కోపంగా ఉండకు ఒంటరిగా మిగులకు

మన కోపమే మనకు శత్రువు
మన శాంతమే మనకు రక్ష
కోపం ఒంటరిగానే వస్తుంది కానీ
తనతో పాటు అంతవరకు
కష్టపడి సంపాదించిన
మంచితనం సామాజిక
సంబంధాలు పేరు ప్రతిష్టలు
బంధువులు స్నేహితులు
అందరినీ తీసుకుపోయి
మనల్ని ఒంటరిని చేస్తుంది.

అందుకే కోపం రాకుండా
చూసుకోవాలిజి
పనిలో సంతోషాన్ని
వెతుక్కోవాలి,
సంతృప్తిలో సౌభాగ్యం
చూసుకోవాలి

కోపంవధులుకో
కలిమిడి తనంపెంచుకో
కలిమి లేమిలో కలహాలు వద్దు
కలిసి వుండడమే
జీవన శైలి కావాలి
కోపరహిత సమాజ స్థాపనకు
యోగా ధ్యానం మనోనియంత్రణ
సాధనం కావాలి
శాంతి పథమే మన మార్గమైతే
సంక్షోభ రహిత సమాజం
ఆవిర్భవిస్తుంది



నేదునూరి కనకయ్య
ఛైర్మెన్,
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్,

## వెల్లుట్ల, అన్నసాగర్ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 24: ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ శుక్రవారం వెల్లుట్ల, అన్నసాగర్ గ్రామాలలో ప్రతీ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు .ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి ఈ ఆరోగ్య కేంద్రాలు ముఖ్య భూమిక పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాలను సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. వైద్యులతో మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎమ్ హెచ్ఓ, ఎఎన్ఎమ్, ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్లు, వెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని సమర్ధవంతంగా నిర్వహించడానికి దక్షిణ మధ్య రైల్వే ఏర్పాట్లు

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24: దక్షిణ మధ్య రైల్వే అధికారులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అదనపు సౌకర్యాలపై మీడియా ప్రతినిధులకు వివరించారు. దక్షిణ మధ్య రైల్వే దసరా, దీపావళి మరియు ఛట్ పూజ పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణీకుల రద్దీని సజావుగా మరియు క్రమబద్ధంగా నిర్వహించడానికి అనేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా, పండుగ రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి జోన్ చేసిన ఏర్పాట్లను వివరించడానికి దక్షిణ మధ్య రైల్వే ఈరోజు అనగా అక్టోబర్ 24, 2025న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాల కృష్ణన్ సికింద్రాబాద్ స్టేషన్‌లో అమలు చేయబడిన జనసమూహాల నిర్వహణ పద్ధతుల గురించి మీడియా సిబ్బందికి వివరించారు. వీరితోపాటు సికింద్రాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్/ఆపరేషన్స్ శ్రీ ఎ. సంజీవరావు, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎ. శ్రీధర్‌బీ సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీమతి షిఫాలి మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ సంవత్సరం సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల్లో జరిగే పండుగ సీజన్ కోసం సికింద్రాబాద్ డివిజన్ గ్రేడెడ్ క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అభివృద్ధి చేసిందని అన్నారు. ప్రయాణీకులు మరియు వాహనాల కదలిక, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వినియోగం, ఎక్కువ రద్దీగా ఉన్న సమయాన్ని అంచనా వేయడం, స్టేషన్‌కు చేరుకునే ట్రాఫిక్ అధ్యయనం మొదలైన వాటి గురించి వివరణాత్మక సర్వేలు నిర్వహించబడ్డాయి. సికింద్రాబాద్ స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు జరుగుతున్న ఈ కీలకమైన సమయంలో జనసమూహ నిర్వహణను ప్లాన్ చేయడంలో ఈ అంచనాలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని మరియు సికింద్రాబాద్ స్టేషన్‌కు సగటున 1.34 లక్షలు మంది వస్తుండగా, పండుగల సీజన్‌లో ఇది దాదాపు 1.84 లక్షలకు చేరుకుంటుందని తెలిపారు . ప్లాట్‌ఫారమ్‌కు ఒకవైపు గేట్ 2 మరియు గేట్ 4 వద్ద కొత్త హెూల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయడం, కాజీపేట చివర వైపు కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిని తెరవడం, సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్ వైపు కొత్త ఎగ్జిట్ గేట్ 5%ూ% తెరవడం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలల గురించి కూడా ఆయన





వివరించారు. ప్రధాన నగర టెర్మినల్స్‌లో రద్దీని తగ్గించడానికి, అధిక డిమాండ్ ఉన్న మార్గాల్లోని 24 రైళ్లకు లింగంపల్లి, హైటెక్ సిటీ మరియు చర్లపల్లి స్టేషన్లలో అదనపు స్టాప్‌లను సమర్థవంతంగా ఏర్పాటుచేయబడినాయి. వీటితోపాటు 92 కెమెరాలతో కూడిన పటిష్టమైన సి.సి.టి.వి నిఘా, మెరుగైన మౌలిక సదుపాయాలు గల 17 టికెటింగ్ కౌంటర్లు మరియు 20 ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు, సికింద్రాబాద్ స్టేషన్ మరియు డివిజనల్ ప్రధాన కార్యాలయాలలో వార్ రూమ్‌ల ఏర్పాటు వంటివి సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం కొన్ని చర్యలు తీసుకొనబడినాయి . అన్ని విభాగాలను సమన్వయం చేయడం ద్వారా కార్యాచరణ ప్రణాళిక అమలు గు రించి కూడా ఆయన వివరించారు. వాటిలో కొన్ని గేట్ల వద్ద నియంత్రిత ప్రవేశం/నిష్క్రమణ, ఎఫ్. ఓ. బి పై రద్దీ లేకుండా చేయడం , హాట్‌స్పాట్ పర్యవేక్షణ, క్యూ నిర్వహణ, ప్రయాణీకుల సహాయం/మార్గదర్శకత్వం నిర్ధారించడానికి ఆర్. పి. ఎఫ్ మరియు టికెట్ తనిఖీ సిబ్బందితో కూడిన వ్యవస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. 24 గంటలూ వార్ రూమ్‌ల నిర్వహణ దానాపూర్ ఎక్స్‌ప్రెస్ మరియు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ వంటి గుర్తించబడిన రైళ్లకు క్యూ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించడం. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణీకుల యాక్సెస్ నియంత్రణ. జనరల్ టిక్కెట్లు మరియు ప్లాట్‌ఫామ్ టిక్కెట్ల అమ్మకాలను నియంత్రించడం ద్వారా అక్టోబర్ 19 నుండి 21 వరకు దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు కూడా ఇదే విధానాన్ని అమలు చేయడమైనది . ప్రయాణీకులు యూ. టి. ఎస్ మొబైల్ యాప్ మరియు రైల్ వన్ యాప్‌లను ఉపయోగించుకునేలా ప్రోత్సహించడానికి చురుకైన అవగాహన ప్రచారాలు నిర్వహించడమైనది . రైలు రాకపోకలు/నిష్క్రమణలు, ప్రత్యేక రైళ్లు, స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్ నంబర్లు మరియు కోచ్ స్థానాలకు సంబంధించిన సమాచారాన్ని మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో సకాలంలో మరియు ఖచ్చితమైన వ్యాప్తి చేయడం. ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణం కోసం పునరాభివృద్ధి చేయబడుతున్న ప్రదేశాలలో, సరైన బారికేడింగ్ మరియు నిర్మాణ సామగ్రిని తొలగించడం. డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ సికింద్రాబాద్ స్టేషన్‌లో రైళ్ల నిర్వహణ మరియు స్టేషన్‌లో రద్దీని నియంత్రించడం గురించి మీడియా ప్రతినిధులతో సంభాషించారు. అంతకుముందు, సికింద్రాబాద్ డి.ఆర్.ఎం. సీనియర్ అధికారులు మరియు మీడియా ప్రతినిధులతో కలిసి హెూల్డింగ్ ప్రాంతాలు, బుకింగ్ కౌంటర్లు, నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని సందర్శించి రద్దీ నియంత్రణ చర్యల పై ప్రస్తుతం అమలు చేస్తున్న విధివిధానాలపై సమగ్ర చిత్ర మాలికను మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎ. శ్రీధర్ మీడియాను స్వాగతిస్తూ, పండుగ సీజన్‌లో రద్దీ పెరగడం మరియు కొనసాగుతున్న పునరాభివృద్ధి పనుల దృష్ట్యా స్టేషన్‌లో అమలు చేయబడుతున్న రద్దీ నిర్వహణపై తీసుకున్న వ్యూహాల ప్రాముఖ్యతను వివరించారు. అన్ని విభాగాల సహకారం మరియు సమన్వయం వల్ల రైలు వినియోగదారులు రైళ్లు ఎక్కడానికి మరియు దిగడానికి సజావుగా మరియు ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణించేలా చర్యలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు.

# బాల కార్మిక రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక లను అమలు చెయ్యాలి

రాజ్యాంగంలో పేర్కొన్న "ఉచితవిద్య"అందని ద్రాక్ష ఐయింది .ప్రభుత్వం విద్యారంగం నుండి తప్పుకొని ప్రైవేట్ 'కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడం వల్ల పేదవర్గాలకు"విద్యమిద్యే" గామారింది. కార్పొరేట్ విద్యా ఖరీదు కావడంవల్ల పేదవర్గాల బాలలు చదువుకు దూరమై కార్మికులుగా పనిచేస్తున్నారు.

దేశంలో నెలకొన్న సామాజిక'ఆర్థిక రాజకీయ'సామాజిక' సాంస్కృతిక పరిస్థితులు ప్రభుత్వాలు అవలంబిస్తున్న అశాస్త్రీయ సమగ్ర విద్యా పాలన విధానాలు నిర్లక్ష్యం ఉదాసీనత 'బాలల విద్యకు ఆటంకంగా పరిణమించాయి. ఇంకా కొంత మంది పిల్లలు వంశ పారంపర్యంగా వస్తున్న పనుల్లో(కులవృతుల్లో) వృత్తుల్లో పని చేస్తున్నారు.

కరోనా బిబాలకార్మికులు

కరొనాప్రభావం కరొనా ప్రభావం కారణంగా చాలా మంది బాల కార్మికులు జీతంలేని పనులు చేస్తున్నారు అని "ఐ ఎల్ ఓ" తెలిపింది.కరోనా వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగ పేదకుటుంభాల బాలల మీద ప్రభావం పడింది. కోవిడ్ 19 వల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడం వల్ల బాల కార్మిక వ్యవస్థ పైగత 20 సంవత్సరాలలో సాధించిన పురోగతి వెనుకకు నెట్టి వేయబడిందని పేదరికంలోకి జారుకున్న వారి సంఖ్య 4 కోట్ల నుండి 6 కోట్లకు పెరిగింది .ఒక్క శాతం పేదరికం పెరిగితే 0.7 శాతం బాల కార్మికులు పెరుగుతారని యూనిసెఫ్ అధ్యయనంలో తేలింది ".

**ప్రమాద కరమైన పనుల్లోబి బాలకార్మికులు**

ఐ ఎల్ ఓ "అంచనాలప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 15.2 కోట్ల మంది బాలకార్మికులు ఉండగా అందులో 7.2 కోట్ల పిల్లలు ప్రమాదకరమైన పనుల్లోపనిచేస్తున్నారు .బాలకార్మిక వ్యవస్థపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయాలనే వాదన బలపడుతుంది. ఫలితంగా ప్రపంచ దేశాలు బాలకార్మిక వ్యతిరేక చట్టాలను నీరుగార్చే ప్రమాదం పొంచివుందనే హెచ్చరికలుచోటుచేసుకోవడం శోచనీయం.

ఈసమయంలో మనం సరైన నిర్ణయం తీసుకోకపోతే ఓతరాన్ని కోల్పోయే ప్రమాదం వుంది. 2000 నుండి 2016 మధ్య ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మికుల సంఖ్య38 శాతం తగ్గింది.

బాలకార్మికులు జీవితాలు సమస్యల వలయంగా మారాయి. అనేక ఇబ్బందులు పడుతున్నారు కనీసం ప్రాథమికవిద్య'వైద్యానికి నోచుకోవడంలేదు.పోషకాహార లోపం వల్లశారీరక ఎదుగుదల సరిగా ఉండడంలేదు.అనేక మానసిక ఆరోగ్యసమస్యలను ఎదురుకొంటున్నారు.

**ఎక్కువ పని గంటలులి లితక్కువవేతనాలు**

ప్రైవేట్ యాజమాన్యాలు బాల కార్మికులతో ఎక్కువగా పని చేయిస్తున్నాయి . బాలకార్మికులు తక్కువ వేతనాలు ఎక్కువపని గంటలతో అనారోగ్య పరిస్థితుల్లో పనిచేస్తూ శ్రమదోపిడీకిగురవుతున్నారు. సామర్థ్యానికిమించి పనులు చేయిస్తున్నారు.

**బాల కార్మికులుబి లైంగికదాడి**

ప్రమాదకర పరిస్థితుల్లో సైతం పనిచేస్తూ. బాలకార్మికులు భౌతిక 'లైంగిక దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**భవిష్యత్తు అంధకారం**

భవిష్యత్తు అంధకారం బాల కార్మికులుఅద్భుత మైన జీవితం గడిపేందుకు అవకాశాలు తక్కువ ఉన్నాయి. వీరికి సరైన విద్య 'వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి .పోటీతత్వము రాజ్యమేలుతున్న సమాజంలో బాలలు అన్నిరకాలుగా వెనకబడి పడిపోతున్నారు .తగిన విద్యార్హతలు 'నైపుణ్యాలు లేక పోవడం వల్ల పెద్దవారైనాక సరైన ఉపాధి దొరకనిస్థితి నెలకొన్నది .

**వ్యభిచారం' డ్రగ్స్ మాఫీయా ఉచ్చులో బాల కార్మికులు**

పలువురు బాలకార్మికులు ఎక్కువ పనిగంటలు తక్కువ వేతనాలు పొందుతూ శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు.అక్రమ రవాణా 'వేశ్యావృతి 'డ్రగ్ మాఫియాకు బలవుతున్నారు. నేరాలకు పాలుపడే వైఖరి(నేర ప్రవృత్తి )పెరిగి హింసాత్మక ఘటనలకు పాలుపడే ప్రమాదం వుంది. ఫలితంగా వారి బంగారు భవిష్యత్తు అంథకారంగ మారుతుందని పలుసర్వేలువెల్లడిస్తున్నాయి .ఉపాధిఉద్యోగ

మార్గాలు వెతుక్కునేందుకు సరైనమార్గదర్శనం లేకపోవడం ఆర్థిక తోడుపాటు లేకపోవడం నైపుణ్య లేమి వంటి కారణాల వల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారు.ఇందుకు ప్రభుత్వం చట్టాలు సమాజం సంక్షేమ పథకాల అమలులో సమన్వయము లోపించడంగొప్ప లోపం .

బాలకార్మిక వ్యవస్థనిర్మూలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుముఖ చర్యలు చేపట్టాలి.దేశంసంపదైన బాలలు బాల కార్మికవ్యవస్థలో మగ్గిపోతే దేశ భవిష్యత్తు అందకరమౌతుంది.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక.చట్టాలను కఠినంగ అమలు చేసి సమూలంగా నిర్మూలించాలి . బాలలకు తగిన విద్య శిక్షణ అందించి విలువైన నిపుణతగల మానవ వనరులుగా తీర్చిదిద్దాలి.ఉపాధి హామీ పథకం 'సాంకేతిక నైపుణ్య అభివృద్ధి 'సహకార సంఘాలు సాంఘిక భద్రత పథకాల అమలు చెయ్యాలి .ఇటీవల భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా వల్ల తల్లితండ్రులనుకోల్పోయిన బాలలకు ప్రత్యేక పథకం ప్రవేశపెట్టడం హర్షణీయం . బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకొరకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సామాజిక సంస్థలు సమిష్టిగా కలిసి ఉద్యమించాలి . బాలకార్మిక వ్యవస్థనిర్మూలనకొరకుప్రవేశపెట్టిన చట్టాలు అమలు చేయాలి. బాలలతోపని చేయించుకునే యజమానులకు కఠిన శిక్ష విధించాలి .బాలలందరికి విద్య అందించేందుకు కృషి చేయాలి. బాలకార్మిక వ్యవస్థ కారణమైన సామాజిక ఆర్థిక సాంఘిక వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకొనిరావడం ద్వారా మాత్రమే బాలకార్మికవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుంది పిల్లలను బడిలోచేర్పించి నంత మాత్రాన ఈసమస్య పరిష్కారంకాదు. వారి తల్లిదండ్రులు ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించాలి. తల్లితండ్రులకు "కౌన్సెలింగ్ కేంద్రాలను" ప్రారంభించాలి

"కమ్యూనిటీ కౌన్సిలింగ్ "వ్యవస్థను సమర్థవంతంగా అమలు చెయ్యాలి.బాలకార్మికులు కొరకు ప్రతేక పాఠశాలలు నెలకొల్పాలి బాలకు పౌష్టిక ఆహారం అందించాలి . పాఠశాల విద్య ఉచిత బోజన వసతి ఏర్పాటు చెయ్యాలి .తల్లితండ్రుల సంరక్షణ లేని అనాధబాలల కొరకు ప్రత్యేక రక్షణ సంరక్షణ సౌకర్యాలు వసతి కలిపించాలి.

ప్రపంచ దేశాలలో ఉన్న బాల కార్మికుల సంఖ్యలో మనభారత్ దేశం ముందు వరుసలో ఉంది. మన దేశంలో దాదాపు కోటి వరకు బాల కార్మికులు ఉన్నట్లుఅంచనా. ఈ వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నిస్తున్నాయి కఠినచట్టాలు అమలు చేస్తున్నాయి .అయినప్పటికీ బాలకార్మిక వ్యవస్థ ను నిర్మూలించేలేక పోతున్నాము. ప్రభుత్వం జాతీయ బాలకార్మిక ప్రాజెక్టును అమలుచేస్తుంది ఇందులో భాగంగా పనుల్లో మగ్గుతున్న బాలలను గుర్తించి వారికి అవాసం కలిపించి విద్యను అందిస్తున్నారు .ప్రస్తుతం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం సత్ఫలితాలు ఇస్తుంది.బాలలు బైట వుండరాదు ప్రతిఒక్కరికీనిర్బంధ ప్రాథమికవిద్యనుఅందించాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది .బాలకార్మిక నిషేధచట్టం ప్రకారం14యేళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదు . దీనిని అతిక్రమించిన వారిమీద చట్టబద్ధ చర్యలు తీసుకుంటారు .జైలుశిక్ష తో పాటు జరిమానావిధిస్తారు.


**యునెస్కో కృషి**

అంతర్జాతీయ బాలల హక్కుల కోసం కృషి చేస్తున్న యునెస్కో వివిధ దేశాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాలు రూపొందించి 15 యేళ్ల లోపు పిల్లలనుఎక్కడ పనుల్లో చేర్చకోరాదని 18 యేళ్ల లోపువారికకఠినమైనపనులకు ఉపయోగించరాదు అని నిబంధనలు సభ్య దేశాలప్రభుత్వాలు అమలు చెయ్యాలని ఆదేశించడం గమనార్హం. బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి ఏఒక్క నిబంధననునీరు కార్చ కూడదని" ఐ ఎల్ ఓ"కుచెందిన "బెంజ్ మెన్ స్మిత్" అంటాడు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల రూపకల్పన ప్రాథమిక విద్యను అందించడంలో యునెస్కో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. 2025నాటికి బాలకార్మిక.వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని సుస్తిరాబివృద్ధి లక్ష్యాల్లో నిర్దేశించారు. ఈదిశగా ప్రపంచదేశాలు కృషిచెయ్యాలని బాలలహక్కుల రక్షణ పర్యవేక్షణకు పనిచేస్తున్న పలు సంస్థలు ప్రభుత్వాలకు సూచించడం గమనార్హం. బాలలను హింస 'దోపిడీ దుర్వినియోగం నుండి రక్షించాలి.

బాలలసంక్షేమమే లక్ష్యంగా బాలల బంగారు భవిష్యత్తు కు దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహంతో బాల కార్మిక రహిత భారత్ నిర్మాణానికి పాటు పడటం ప్రభుత్వం కృషి చెయ్యాలి. బాలల బంగారు భవిష్యత్తుకు తగిన వాతావరణాన్ని సృష్టించడం సామాజం యొక్కగురుతర బాధ్యత బాలల్ని శారీరక మానసిక సాంఘిక మానవీయ కోణంలో ఎదిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలి. నేటి బాలలు రేపటి పౌరులు అన్నది నినాదం కాకుండా ప్రభుత్వాల విధానం కావాలి.

బాల కార్మిక రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక లను అమలు చెయ్యాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
9440245771 కరీంనగర్

# రక్తదానం ప్రాణదానంతో సమానం

-అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం
-పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24:పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం ఈరోజు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పోలీసు అధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగినది. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎస్పి వెంట అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి నరసింహ చారి, ఆర్ఎస్ఐ లు అశోక్, రాజశేఖర్ రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పౌరులు పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు, జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన సికి సెల్ సొసైటీ వారు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు.ఈ

# ఒక బ్యాటర్‌ను తగ్గించైనా కుల్‌దీప్‌ను తీసుకోవాల్సింది: మాజీ క్రికెటర్



పెర్త్ వన్డేలో ఓటమి చవిచూసిన టీమ్ఇండియా అడిలైడ్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైంది. భారత జట్టు దాదాపు 17 సంవత్సరాల తర్వాత ఈ వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌లో ఓడిపోయింది. రోహిత్ శర్మ , శ్రేయస్ అయ్యర్ , అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో రాణించినప్పటికీ.. బౌలింగ్, ఫీల్డింగ్‌లో లోపాల వల్ల భారత జట్టు విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా నిర్దేశించిన 265 పరుగుల లక్ష్యాన్ని.. ఆసీస్ జట్టు 8 వికెట్లు కోల్పోయి 22 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. మొదటి రెండు వన్డేల్లోనూ కుల్‌దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే అతడికి తుది జట్టులో కచ్చితంగా చోటు కల్పించాలని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వరుణ్ ఆరోన్ అభిప్రాయపడ్డాడు. 'టీమ్‌లో ఒక బ్యాటర్‌ను తగ్గించైనా కుల్‌దీప్‌యాదవ్‌ను జట్టులోకి తీసుకోవాల్సింది. అతడు వికెట్ టేకింగ్ బౌలర్. జట్టులో ఒక బ్యాటర్‌ను తగ్గిస్తే.. తమ వెనక రన్స్ చేసే వారు లేరని, మిగతా బ్యాటర్లు మరింత బాధ్యతాయుతంగా ఆడేందుకు ప్రయత్నిస్తారని నా అభిప్రాయం' అని అతడు అన్నాడు.

'టీమ్ఇండియా మొదటి నుంచీ ఏడుగురు బ్యాటర్లతో ఆడలేదు. జట్టులోకి కుల్‌దీప్‌ను తీసుకుంటే.. అతడు కచ్చితంగా వికెట్లను కూల్చగలడు. భారత జట్టు ప్రత్యర్థి వికెట్లు తీసుకోవడం కంటే కూడా.. ఆ బ్యాటర్లు పొరపాటు చేసి వికెట్లు కోల్పోవాలని చూసింది. ఈ విషయం భారతజట్టు ఆటతీరు చూస్తేనే అర్థమైంది' అని వరుణ్ ఆరోన్ కుండబద్దలు కొట్టినట్లుగా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

టీమ్ఇండియా మొదటి రెండు మ్యాచుల్లో ఓడిపోవడంతో.. మూడు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే 2-0 తేడాతో కోల్పోయింది. ఇక చివరి వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. అలాగే సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో అక్టోబర్ 29 నుంచి టీమ్ఇండియా ఆసీస్‌తో అయిదు టీ20ల సిరీస్ ఆడనుంది.

## కన్నీళ్లు పెట్టకూడదని భావించా.. కానీ: కివీస్ సారథి సోఫీ డివైన్ భావోద్వేగం



: ఐదు ప్రపంచ కప్‌ల్లో ఆడిన న్యూజిలాండ్ మహిళా జట్టు కెప్టెన్ సోఫీ డివైన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ చేతిలో ఓటమితో వన్డే ప్రపంచ కప్ 2025 టోర్నీలో సెమీస్ అవకాశాలను కివీస్ కోల్పోయింది. దీంతో ఆదివారం ఇంగ్లాండ్‌తో మ్యాచ్ అనంతరం వన్డేలకు వీడ్కోలు పలుకుతానని వెల్లడించింది. ఈ సందర్భంగా భారత క్రికెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తమ దేశంలో డొమెస్టిక్ క్రికెట్ ఇంకా మెరుగవ్వాలని.. భారత్‌కు మాత్రం మహిళల ప్రీమియర్ లీగ్‌తో ప్రయోజనం చేకూరుతోందని తెలిపింది. డబ్ల్యూపీఎల్ వల్ల క్రికెట్‌కు గౌరవం వచ్చిందని వెల్లడించింది.

"ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడుకోవాలి. భారత్‌లో 150 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. మా దేశం చాలా చిన్నది. కేవలం ఐదు కోట్ల మంది మాత్రమే. భారత్‌లో దేశవాళీ క్రికెట్ వ్యవస్థ, నిర్మాణం మాతో పోలిస్తే చాలా భిన్నం. అందుకే, మా దేశ మహిళల క్రికెట్ ఎలా ముందుకు వెళ్తుందో ఆసక్తికరంగా చూస్తున్నా. ఆ స్థాయిలో మద్దతు లభించాలని కోరుకుంటున్నా.




## సైకాలజిస్ట్ ప్రతీకా.. తండ్రి తీర్చిదిద్దిన క్రికెట్ మెరుపులా!

%మ్యాచ్‌లు గెలవాలంటే ఓపెనింగ్ బాగుండాలి. ఒకరు విఫలమైనా.. మరొకరు ఆదుకోవాలి. ఒకరు ఇబ్బందిపడుతుంటే.. మరొకరు దూకుడుగా ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాలి. ఈ మాటలు సరిగ్గా భారత మహిళా జట్టు ఓపెనింగ్ ద్వయానికి అతికినట్టే ఉంటాయి. సీనియర్ స్మృతి మంధాన ఒత్తిడికి గురైనప్పుడు.. నేనున్నానంటూ 'ప్రతీకా రావల్' జోరు పెంచి అదరగొట్టింది. కివీస్‌పై అద్భుత సెంచరీతో (122) ఆకట్టుకుంది. మరి ఈ 'సైకాలజిస్ట్' ఆట వెనుక తండ్రిదే కీలక పాత్ర.

### అదే ప్రతీకా స్పెషల్..

అందరూ ఎక్కువగా స్మృతి మంధాన గురించే మాట్లాడతారు. ఎందుకంటే భారత మహిళా క్రికెట్‌లో ఆమె ఓ స్టార్. దూకుడుగా ఆడటంతోపాటు ఎన్నో కీలక మ్యాచులు గెలిపించింది. కానీ, ఈ ప్రపంచకప్‌లో ఆమెతోపాటు మరొకరి గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిందే. ఆమే ఓపెనర్ ప్రతీకా రావల్ (. ఒక్కసారి మినహా ప్రతి మ్యాచ్‌లోనూ 30+ స్కోరు చేయడం విశేషం. ఒకవైపు స్మృతి మంధాన ఆరంభంలో కుదురుకోవడానికి ఇబ్బందిపడేది. ఆ సమయంలోనూ ప్రతీకా ఎదురుదాడికి దిగి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచేది. అందువల్లే స్మృతి తొలి మూడు మ్యాచుల్లో తన స్థాయి ఆటను ప్రదర్శించలేకపోయినా.. ప్రతీకా తోడ్పాటుతో ఒత్తిడి నుంచి బయటపడింది. బంతిని బౌండరీ వైపు అలవోకగా పంపించడం ప్రతీకా స్పెషల్. అందులోను మరీ గట్టిగా కొట్టినట్టూ ఉండదు. సరైన టైమింగ్‌తో స్టాండ్స్‌లోకి పంపిస్తుంది. ఇలాంటి మెగా టోర్నీల్లో మంచి ప్రదర్శన ఇవ్వాలంటే ఎంతో అనుభవం ఉండాలి. కానీ, 25 ఏళ్ల ప్రతీకా అరంగేట్రం చేసి సంవత్సరం కూడా కాలేదు. అయినా సరే ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆడేందుకు కారణం 'సైకాలజీ' చదవడమేనని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. 75 శాతం మార్కులు సాధించిన ఆమె.. ప్రత్యర్థి ప్లేయర్ మైండ్‌సెట్ ఎలా ఉంటుందో ముందే ఊహించేస్తుంది. అందుకు తగినట్టుగా తన ఆటతీరులో మార్పు చేసుకుంటుంది.

### తండ్రి తీర్చిదిద్దిన తనయ..

ప్రతీకా రావల్ తండ్రి ప్రదీప్ కూడా క్రికెటరే. జాతీయ జట్టుకు ఆడలేకపోయినప్పటికీ తన కుమార్తెను మాత్రం అంతర్జాతీయ మ్యాచుల్లో ఆడేలా తీర్చిదిద్దాడు. క్రికెట్ మ్యాచ్‌లకు అంపైరింగ్ కూడా చేసే ప్రదీప్.. తన కుమార్తెకు దగ్గరుండి కోచింగ్ ఇచ్చాడు. యూనివర్సిటీ స్థాయిలో మీడియం పేసర్ కమ్ హార్డ్ హిట్టర్ అయిన ప్రదీప్ తన కుమార్తెను కూడా అలాగే తీర్చిదిద్దారు. అయితే, ప్రతీకా కెరీర్ ఆరంభం గొప్పగా ఏమీలేదు. గతేడాది డిసెంబర్‌లో అరంగేట్రం చేసిన ఆమె.. మొదట్లో అనుకున్నంత మేర రాణించలేకపోయింది. కానీ, ఆమె మెరుగుపర్చుకున్న తీరు అద్భుతం.

ఇప్పుడు భారత మహిళా క్రికెట్ జట్టులో నాణ్యమైన ఓపెనర్‌గా ఎదిగింది. స్వతహాగా సైకాలజిస్ట్ కావడంతో.. క్లిష్ట పరిస్థితుల నుంచి ఎలా బయటకు రావాలనే దానిపై తీవ్రంగానే కసరత్తు చేసింది. ప్రత్యర్థుల ఆలోచనలే కాకుండా.. ఆటను అర్థం చేసుకోవడం మొదలుపెట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్‌తోనే కాకుండా.. బౌలింగ్‌లోనూ తన సత్తా ఏంటో చూపించింది. రానున్న రోజుల్లో తప్పకుండా 'ఆల్‌రౌండర్' పాత్ర పోషించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. నవీ ముంబయి మైదానంలో తన కుమార్తె పేరును అభిమానులు హోరెత్తించడంతో తండ్రి ప్రదీప్ ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. తనకు గూస్‌బంప్స్ వచ్చాయంటూ ఆనందం వ్యక్తంచేశారు.

మూడేళ్ల వయసులో తన కుమార్తెకు బ్యాట్‌ను అందించిన ప్రదీప్.. తొమ్మిదేళ్లకే అకాడమీకి పంపించారు.

ఆ వయసులోనే యూనివర్సిటీ స్థాయి మ్యాచ్‌లో ప్రతీకా హాఫ్ సెంచరీ కొట్టింది. అప్పుడు అక్కడి రంజీ స్థాయి ప్లేయర్లు తన కుమార్తె గురించి గొప్పగా చెప్పడం సంతోషం కలిగించిందని ప్రదీప్ తెలిపారు. తప్పకుండా ఈ స్థాయికి చేరుకుంటుందని అప్పుడే భావించినట్లు తాజాగా వెల్లడించారు.

చివరిగా: తొలిసారి వరల్డ్ కప్ 'ట్రోఫీ'ని అందుకోవాలని భారత్ ఉవ్విళ్లూరుతోన్న వేళ.. ఈ టోర్నీలో స్మృతి మంధానతో కలిసి ప్రతీకా రావల్ ఓపెనింగ్ బాగుంది. ఇక కివీస్‌తో మ్యాచ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు స్మృతికి దక్కినా.. ప్రతీకా ఆట కూడా గుర్తుండిపోతుంది. మున్ముందూ ఇదే తీరుతో ఆడితే టీమ్ఇండియా కల నెరవేరడం పెద్ద కష్టమేం కాదు..!

# ఆలసించిన ఆశాభంగం.. వారికిదే అద్భుత అవకాశం



ప్రస్తుతం అందరి చూపూ వారిద్దరి పైనే! ఏడు నెలల విరామం అనంతరం ఆ ద్వయం వన్డేల్లో పునరాగమనం చేసింది. ఆ మ్యాచ్‌లో వారు విఫలమయ్యారు. ఒకరు ఎనిమిది పరుగులు చేస్తే.. మరొకరు డకౌట్‌తో నిరాశపరిచారు. రెండో మ్యాచ్‌లో వారిలో ఒకరు హాఫ్‌సెంచరీతో ఫామ్‌లోకి వస్తే.. మరొకరు మళ్లీ డకౌట్‌గా వెనుదిరిగారు. మీకు ఈ పాటికే అర్థమై ఉంటుంది. వారిద్దరూ మరెవరో కాదు.. ఒకరు రోహిత్ శర్మ , మరొకరు విరాట్ కోహ్లి ( అని. వారిద్దరూ తమ కెరీర్ చరమాంకంలో ఉన్నారు. వన్డే వరల్డ్ కప్ 2027 వరకూ ఆడతారో లేదో తెలియని పరిస్థితి. ఈ విషయమై సెలక్టర్లు సైతం ఎటూ తేల్చిచెప్పడం లేదు. 'వారు సరిగా ఆడనంత మాత్రాన ఇప్పటికిప్పుడు టీమ్‌లోంచి తీసేయలేం. అలాగే బాగా ఆడుతున్నారని వరల్డ్‌కప్‌లో ఆడిస్తామనీ చెప్పలేం' అని ఉత్కంఠను కొనసాగిస్తున్నారు.

### సంధికాలపు సందిగ్ధత!

ప్రస్తుతం టీమ్ఇండియాలో సంధికాలం నడుస్తోంది! సీనియర్లందరూ నిష్క్రమిస్తూ.. యువతకు ఛో ఇస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇప్పటికే టీమ్ఇండియాకు ) ఎంతో చేశారు. కొత్తగా వాళ్లు నిరూపించుకోవడానికి ఇంకేమీ లేదు. భారత జట్టు కూడా ఇంకా వారి బ్యాటింగ్ ప్రదర్శనపైనే ఆధారపడటమూ సరికాదు. జట్టులోని యువ ఆటగాళ్లు రో-కో ద్వయం నుంచి బ్యాటన్‌ను అందుకొనే సమయం ఆసన్నమైంది!

### ఇదే మంచి ఛాన్స్..

ప్రస్తుతం టీమ్ ఇండియా, ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. శ్రేయస్ అయ్యర్ ), కేఎల్ రాహుల్), నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ ), హర్షిత్ రాణాకు బ్యాటింగ్‌లో రాణించడానికి ఇదే మంచి అవకాశం. ముఖ్యంగా నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్‌కు ఆల్ రౌండర్లుగా నిరూపించుకోవడానికి ఇంతకన్నా అద్భుతమైన ఛాన్స్ మరోటి లేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి విఫలమవుతున్న వేళ.. వీరు ఒక అడుగు ముందుకేసి బ్యాట్ ఝళిపిస్తూ, నిలకడగా రాణిస్తే.. స్టార్ క్రికెటర్లుగా తమను తాము మలుచుకోవచ్చు.

### వచ్చే సిరీస్‌ల్లో..

ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌ల అనంతరం టీమ్ఇండియా దక్షిణాఫ్రికాతో నవంబర్‌లో మూడు, న్యూజిలాండ్‌తో డిసెంబర్‌లో మూడు, జులై 2026లో ఇంగ్లాండ్‌తో మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో ఆరు వన్డేలు స్వదేశంలో, మూడు వన్డేలు ఇంగ్లాండ్‌లో జరగనున్నాయి. వీటిలో యువ క్రికెటర్లు సత్తా చాటాలి. వన్డే వరల్డ్ కప్ 2027 నాటికి రో-కో ఆడకపోయినా.. ఆ ప్రభావం టీమ్ఇండియాపై పడకుండా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉంది.

## గంటసేపు వేచి చూసినా మాకు ట్రోఫీ కనిపించలేదు: తిలక్ వర్మ




అరుదైన వ్యాధితో బాధపడినట్లు భారత ఆటగాడు తిలక్ వర్మ సంచలన విషయాలను ఇటీవల వెల్లడించాడు. ఆ సమయంలో ముంబయి ఇండియన్స్ మేనేజ్‌మెంట్ తనను ఆదుకొందని గుర్తు చేసుకున్నాడు. తాజాగా ఆసియా కప్ ట్రోఫీ వ్యవహారంపై స్పందించాడు. ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించడంలో ఈ తెలుగు కుర్రాడిదే కీలక పాత్ర. అయితే, భారత్ గెలిచినా ట్రోఫీ ఇవ్వకుండా ఏసీసీ అధ్యక్షుడు మోసిన్ నక్వీ 'పిల్ల చేష్టలు' సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురైంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆ రోజు ఏం జరిగిందో తిలక్ వెల్లడించాడు. దాదాపు గంటసేపు మైదానంలో ఉన్నా సరే ట్రోఫీ తమకు కనిపించలేదని వ్యాఖ్యానించాడు.

"మేమంతా మైదానంలో వేచి చూస్తూ ఉన్నాం. అప్పటికి దాదాపు గంట గడిచిపోయింది. ఇదంతా మీరు టీవీల్లోనూ చూసి ఉంటారు. నాతోపాటు మన ఆటగాళ్లంతా గ్రౌండ్‌లోనే పడుకొని ఉన్నాం. అర్ష్‌దీప్ సింగ్ మాత్రం రీల్స్ చేయడంలో బిజీగా ఉండిపోయాడు. ట్రోఫీ వచ్చేసిందని ఆలోచిస్తూ మేమంతా అలాగే ఉండిపోయాం. కానీ, మైదానంలో ఎక్కడా కూడా ట్రోఫీ కనిపించలేదు. అప్పుడు అర్ష్‌దీప్ కలుగజేసుకొని.. ట్రోఫీ అందుకొన్నట్లుగా క్రియేట్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ సమయంలో ఎలా సంబరాలు చేసుకున్నామో.. ట్రోఫీ లేకపోయినా అలాగే చేద్దామని చెప్పాడు. నాతో పాటు మరో ఐదారుగురు క్రికెటర్లు అలాగే చేశాం" అని తిలక్ తెలిపాడు.

### నమ్మకంతో ఉన్నాం..

"ఆసియా కప్‌లో మేం మూడుసార్లు పాక్‌ను ఢీకొట్టాం. ఫైనల్‌లోనూ గెలుస్తామని మొదటినుంచి నమ్మకంతోనే ఉన్నాం. క్రికెట్ తమాషా గేమ్. ఇలాంటి మెగా టోర్నీల్లో ఆడితే ఆ మజానే వేరు. నేను పాకిస్థాన్‌పై ఎలాంటి ప్యాషన్‌తో ఆడానో.. ఇతర మ్యాచుల్లో అలా ఆడలేకపోవచ్చు. కానీ, జట్టు విజయం సాధించేందుకు చేసే ప్రయత్నం మాత్రం ఆగదు" అని తిలక్ వ్యాఖ్యానించాడు.

# పట్టేశారు సెమీస్ బెర్తు

నవీ ముంబయి

వరుసగా మూడు ఓటములతో ప్రమాదంలో సెమీస్ అవకాశాలు! ఇప్పటికే మూడు సెమీస్ బెర్తులు ఖరారైపోగా.. మిగిలిన ఏకైక బెర్తు కోసం తనతో కలిసి పోటీలో ఉన్న న్యూజిలాండ్‌తో కీలక పోరు! గత మ్యాచ్‌లో గెలిచే అవకాశముండీ ఒత్తిడికి గురై ఓడిపోయిన జట్టు.. చావోరేవో మ్యాచ్‌లో ఎలా ఆడుతుందో అని భారత అభిమానుల్లో ఆందోళన! కానీ ఆట మొదలయ్యాక ఆందోళన అంతా ఎగిరిపోయింది. ఛాంపియన్లలా ఆడిన మనమ్మాయిలు.. కివీస్‌ను అలవోకగా ఓడించి సెమీస్ బెర్తును సొంతం చేసుకున్నారు. సెంచరీలతో చెలరేగిన స్మృతి మంధాన, ప్రతీక రావల్.. మెరుపు ఇన్నింగ్స్ ఆడిన జెమీమా రోడ్రిగ్స్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

మహిళల వన్డే ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ ఓటముల తర్వాత భారత జట్టు గెలుపు బాట పట్టింది. గురువారం 53 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి సెమీస్‌లో అడుగు పెట్టింది. వర్షం వల్ల డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఫలితం తేలిన మ్యాచ్‌లో 44 ఓవర్లలో 325 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 8 వికెట్లకు 271 పరుగులే చేయగలిగింది. ఆ జట్టులో బ్రూక్ హాలిడే (81బీ 84 బంతుల్లో 9ఐ4, 1ఐ6), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్‌బీ 51 బంతుల్లో 10ఐ4), అమేలియా కెర్ (45బీ 53 బంతుల్లో 4ఐ4) పోరాడారు. భారత బౌలర్లలో రేణుక సింగ్ (2/25), క్రాంతి గౌడ్ (2/48), ప్రతీక రావల్ (1/19) రాణించారు. మొదట ఓపెనర్లు ప్రతీక రావల్ (122బీ 134 బంతుల్లో 13ఐ4, 2ఐ6), స్మృతి మంధాన (109బీ 95 బంతుల్లో 10ఐ4, 4ఐ6) శతకాలకు జెమీమా రోడ్రిగ్స్ (76 నాటౌట్‌బీ 55 బంతుల్లో 11ఐ4) మెరుపులు తోడవడంతో భారత్ నిర్ణీత 49 ఓవర్లలో 3 వికెట్లకు 340 పరుగుల భారీ స్కోరు సాధించింది.




ఆ ముగ్గురూ నిలిచినా..: ఛేదనలో కివీస్ ఎంతో మెరుగ్గా బ్యాటింగ్ చేసినప్పటికీ.. సాధించాల్సిన లక్ష్యం మరీ పెద్దది కావడంతో ఆ జట్టు ఏ దశలోనూ గెలుపు రేసులో లేదు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే క్రాంతి.. సుజీ బేట్స్ (1)ను ఔట్ చేయడంతో కివీస్ ఛేదన పేలవంగా ఆరంభమైంది. అయితే జార్జియా ప్లిమ్మర్ (30), అమేలియా నిలకడగా ఆడి జట్టును పోటీలో నిలిపే ప్రయత్నం చేశారు. కానీ ప్లిమ్మర్, కెప్టెన్ సోఫీ డివైన్ (6) స్వల్ప వ్యవధిలో ఔటైపోవడంతో కివీస్‌కు కష్టమే అని తేలిపోయింది. సూపర్ ఫామ్‌లో ఉన్న బ్రూక్ హాలిడే.. అమేలియా, ఇసబెల్లా గేజ్‌లతో భాగస్వామ్యాలు నెలకొల్పింది. కానీ వీరి పోరాటం ఓటమి అంతరాన్ని తగ్గించడానికే ఉపయోగపడింది.

ముందు ఓపెనర్లు.. తర్వాత జెమీమా: మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కివీస్.. ఆ నిర్ణయానికి ఎంతో చింతించేలా సాగింది భారత ఇన్నింగ్స్. ఈ ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో మినహా జట్టుకు ఆశించిన ఆరంభాన్నివ్వలేకపోయిన స్మృతి, ప్రతీక.. లెక్కలన్నీ సరి చేసేలా అద్భుత భాగస్వామ్యంతో జట్టుకు బలమైన పునాది వేశారు. స్మృతి తనదైన శైలిలో చెలరేగిపోతే.. ప్రతీక సంయమనంతో ఆడుతూ, అవకాశం చిక్కినపుడల్లా షాట్లు ఆడింది. ఇటు వికెట్ పడక, అటు పరుగులు ఆగక కివీస్ దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. స్మృతి 49 బంతుల్లోనే అర్ధశతకం సాధించగా.. ప్రతీక 75 బంతుల్లో ఈ మార్కును చేరుకుంది.

18వ ఓవర్లో వంద దాటిన భారత్.. 33వ ఓవర్‌కే 200 మార్కును చేరుకుంది. ఈలోపే స్మృతి 88 బంతుల్లోనే శతకాన్నందుకుంది. అందులో 10 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. మరోవైపు ప్రతీక కూడా సెంచరీ వైపు అడుగులు వేసింది. పార్ట్ టైం స్పిన్నర్ సుజీ బేట్స్ కివీస్ నిరీక్షణకు తెరదించింది. ఓ భారీ షాట్‌కు ప్రయత్నించిన స్మృతి బౌండరీ వద్ద హన్నా రోవ్‌కు క్యాచ్ ఇచ్చింది. తర్వాత ప్రతీక.. జెమీమాతో కలిసి స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. కాసేపటికే ఆమె మూడంకెల స్కోరును (122 బంతుల్లో) అందుకుంది. ఆ తర్వాత ప్రతీక ఔటైనా.. అప్పటికే క్రీజులో కుదురుకున్న జెమీమా.. ఆఖరి ఓవర్లలో చెలరేగి ఆడింది. హర్మన్‌ప్రీత్ (10) మరోసారి నిరాశపరిచినా.. జెమీమా మెరుపులతో భారత్ భారీ స్కోరు సాధించింది.

సెమీస్‌కు ఇలా..?

# ఓటీటీలోకి ధనుష్ 'ఇడ్లీ కొట్టు'...



ధనుష్ నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు' . ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వ ంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొం దడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది.

ఇంతకీ కథేంటంటే..

శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హెూటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు.) అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు.




తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.

# అందుకే కమల్‌హాసన్ 'ఆదిత్య 369' చేయలేదు





బాలకృష్ణ ( సినీ కెరీర్‌లోనే కాదు, తెలుగు సినీ చరిత్రలోనూ విశేషంగా ప్రేక్షకులను అలరించిన చిత్రాల్లో 'ఆదిత్య 369' ( తప్పకుండా ఉంటుంది. ప్రయోగాల దర్శకుడిగా పేరున్న సింగీతం శ్రీనివాసరావు ) తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో వచ్చిన తొలి తెలుగు సినిమాగా దీన్ని చెప్పుకోవచ్చు. టైమ్ మెషీన్ కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచింది.ఇక ఇందులో బాలకృష్ణ ద్విపాత్రాభినయంతో అలరించారు. కృష్ణకుమార్‌గా, శ్రీ కృష్ణ దేవరాయలుగా తన నటనతో ఆకట్టుకున్నారు. అయితే, తొలుత కృష్ణ కుమార్ పాత్రలో కమల్ హాసన్ అయితే ఎలా ఉంటుంది? అని ఆలోచించారట దర్శక-నిర్మాతలు. ఇక శ్రీ కృష్ణ దేవరాయలు పాత్రకు బాలకృష్ణ మాత్రమే న్యాయం చేయగలరని ఆ పాత్రకు ఆయన్ను ఎంపిక చేశారు. కృష్ణ కుమార్ పాత్రకు మాత్రం కమల్ సరిపోతారని, ఈ ఇద్దరితో మల్టీస్టారర్‌గా తెరకెక్కిందామనుకున్నారు. అయితే, అప్పటికి కమల్‌హాసన్ మరో రెండు చిత్రాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టులో నటించేందుకు సాధ్యం కాలేదు. దీంతో బాలకృష్ణే రెండు పాత్రలు పోషించారు.



# కవలలకు జన్మనివ్వనున్న రామ్‌చరణ్.. ఉపాసన

మెగా కుటుంబంలో సందడి రెట్టింపు కానుంది. రామ్‌చరణ్, ఉపాసన దంపతులు కవలలకు జన్మనివ్వనున్నారు. క్లీంకారకు తోడుగా ఇంకో ఇద్దరు చిన్నారులు రానున్నారన్నమాట. ఇటీవల చిరంజీవి నివాసంలో దీపావళి పండుగ సంబరాలతో పాటు, ఉపాసన శ్రీమంతం వేడుక జరిగింది. కుటుంబ సభ్యులు, పలువురు అతిథుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిగాయి. అందుకు సంబంధించిన వీడియోను ఉపాసన ఇన్‌స్టాలో పంచుకున్నారు.ఈ దీపావళి మా ఇంట డబుల్ వేడుకల్ని తీసుకురావడంతోపాటు, ప్రేమని, ఆశీర్వాదాల్ని డబుల్ చేసింది' అంటూ ఆమె పేర్కొన్నారు. దాంతో రామ్‌చరణ్, ఉపాసన దంపతులకి అభినందనలు వెల్లువెత్తాయి. ఈసారి ఈ జంట కవల పిల్లలకు ఆహ్వానం పలికేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని మెగా కుటుంబ సన్నిహితులు తెలిపారు. 2012లో వివాహం చేసుకున్న రామ్‌చరణ్, ఉపాసన జంట 2023లో క్లీంకారకు జన్మనిచ్చారు.

# శరీరమే కాదు... మీ మనసూ జాగ్రత్త



బలంగా ఉండడమంటే మీ భావోద్వేగాలను అణిచివేయడం కాదు వాటిని అంగీకరించి ధైర్యంగా ఉండడమే అంటోంది బాలీవుడ్ నటి సారా అలీఖాన్. అంతేకాదు చిత్రపరిశ్రమలో ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో.. అలానే మనసుని జాగ్రత్తగా చూసుకోవడం అంతే ముఖ్యమంటోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సారా మానసిక ఆరోగ్యం గురించి పలు విశేషాల్ని పంచుకుంది.

"బలం అంటే మీ భావోద్వేగాలను అణిచివేయడం కాదు, వాటిని అంగీకరించే ధైర్యం కలిగి ఉండటం అని నేను నమ్ముతాను. బాలీవుడ్ పరిశ్రమలో ఒత్తిళ్లు తీవ్రంగా ఉంటాయి. కొన్నిసార్లు బలంగా ఉండడానికి ప్రతీది మనమే స్వతహాగా చేయాలనుకుంటాం. కానీ అలా అనిపించినంత సులభం కాదు చేయడం. అలాంటి సందర్భాలలో శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో.. మనసుని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని నేను బాల్యం నుంచే గ్రహించాను".

చిన్న విషయాలూ ముఖ్యమే

"చికిత్స అనేది మానసిక ఆరోగ్య బలహీనతకు సంకేతం కాదు. అది మానసిక వృద్ధికి, స్వీయ అవగాహనకు, మీరు నిజంగానే ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి ఉపయోగపడే సాధనం. నేను ఒకప్పుడు చుట్టూ జరుగుతున్న ప్రతిదానితోనూ ఉక్కిరిబిక్కిరి అయ్యేదానిని. ఆ దశలోనే అమ్మతో సమయం గడపడం, జీవితంలో చిరునవ్వులు పంచే చిన్న విషయాలు కూడా ఎంత ముఖ్యమో గ్రహించాను. ఆ చిన్న చిన్న విషయాలే నన్ను నేను తెలుసుకుని.. తిరిగి పొందేలా సహాయపడ్డాయి".

మానసిక ఆరోగ్యంపై చర్చ జరిగితేనే..!

"నేటి యువత మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడానికి ఆసక్తి చూపడం సంతోషంగా ఉంది. కానీ వాళ్లు చికిత్స తీసుకోవడానికి మాత్రం ఆలోచిస్తున్నారు.

ఈ అంతరాన్ని తగ్గించడానికి మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లే మానసిక శ్రేయస్సు గురించి కూడా చర్చించాలి. దానికి అవగాహన కల్పించడం ముఖ్యం. ఇలాంటి ట్రీట్‌మెంట్‌ని బహిరంగంగా చర్చించినప్పుడు అది సాధారణ సమస్యలానే తర్వాత ఏం జరుగుతుందో అనే భయాన్ని తొలగించడానికి సహాయపడుతుంది". "సహాయం కోరడం బలానికి సంకేతం, బలహీనతకాదు. మనం దానిని ఎంతగా బలపరుస్తామో మానసిక ఆరోగ్యానికి అంత దగ్గరవుతాము. మానసిక శ్రేయస్సు ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకున్న క్షణం నుంచి నా వేగాన్ని తగ్గించుకోవాలని, నన్ను నేను చూసుకోవాలని నిర్ణయించుకున్నాను.

శరీరానికి ఇచ్చే శ్రద్ధ మనసుకు కూడా ఇవ్వాలని భావించినపుడు.. దాని గురించి ఎంత ఎక్కువగా మాట్లాడితే అంతగా ఆ భావనని తెలుసుకుంటాము. మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవడం కంటే శ్రేయస్సు మరొకటి లేదు".

%గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి.

పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.



# ప్రజావగాహనతోనే మార్పు సాధ్యం

* **హైడ్రాకు అన్ని వర్గాల నుంచి సహకారం**
* **ఆ దిశగా విజయం సాధించామన్న హైడ్రా కమిషనర్**

హైదరాబాద్, అక్టోబరు 24 (భారత శక్తి): ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు.. హైడ్రా ఏం చేస్తుందనే విషయమై ఇప్పుడు అందరిలో అవగాహన వచ్చిందని అన్నారు. ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లమాటిక్ రిలేషన్స్ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్స్ డే ను పురస్కరించుకుని "మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో సంస్కరణల అవసరం" అనే అంశంపై గ్రీన్ పార్కు హోటల్‌లో శుక్రవారం జరిగిన సదస్సులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఆ దిశగా నగరంలో మెరుగైన జీవన విధానాలు పెంపొందించేందుకు హైడ్రా పని చేస్తోందని చెప్పారు. ఆ క్రమంలోనే ఆక్రమణల తొలగింపు.. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను పెద్ద యెత్తున చేపట్టామని అన్నారు. ఇటీవల హైడ్రా వార్షికోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలో నాలుగైదు తరగతు విద్యార్థులు కూడా చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ల గురించి వివరించిన తీరే హైడ్రా పట్ల ప్రజల్లో అవగాహన వచ్చిందనడానికి నిదర్శనమన్నారు.

* **భారీ వర్షా లు పడినా.. వరదలు నివారించాం..**

నగరంలో చెరువులను పునరుద్ధరిస్తున్నామని.. ఆక్రమణలతో చెరువు ఆనవాళ్లు కోల్పోయిన బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. త్వరలోనే మరో 5 చెరువులు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే నాలాలను కూడా పరిరక్షించే పనిని చేపట్టామని చెప్పారు. ప్యాట్నీ నాలా విస్తరణతో 7 కాలనీలకు వరద ముప్పు తప్పించామన్నారు. నాలాల్లో పెద్ద మొత్తంలో పూడికను తొలగించి ఈ ఏడాది వరద ముప్పును తగ్గించామన్నారు. చెరువులు.. వాటిని అనుసంధానం చేసే నాలాలను కాపాడుకోకపోతే.. నగరాలను వరదలు ముంచెత్తుతాయని హెచ్చరించారు. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసినా.. నగరంలో వరద కష్టాలు లేకుండా జాగ్రత్త పడ్డామని చెప్పారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నివేదిక ప్రకారం నగరంలో 61 శాతం చెరువులు మాయం అయ్యాయని.. ఇప్పటికైనా అప్రమత్తం కాకపోతే మిగతా 39 శాతం కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో హైడ్రాను ఏర్పాటు చేసి.. చెరువులు, నాలాల పరిరక్షణకు పెద్ద పీట వేస్తోందన్నారు.

* **15 నెలల్లో వెయ్యి ఎకరాలు కాపాడాం..**

ప్రభుత్వ భూములు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పరిరక్షించుకోవాల్సిన అవసరంపై ప్రజల్లో ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. హైడ్రా ఏర్పాటు చేసి ఏడాది దాటి 3 నెలల వ్యవధిలో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామన్నారు. దీని విలువ దాదాపు రూ. 60 వేల కోట్లు ఉంటుందన్నారు. రియర్ అడ్మిరల్ ఆర్. శ్రీనివాసరావు, మేజర్ ఎస్‌పిఎస్ ఓబెరాయ్ గౌరవ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. హైడ్రా లక్ష్యాలు ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ తో అనుసంధానంగా ఉన్నాయని ఆయన అన్నారు. పద్మ కాంత హజారిక (ఓఎస్డి/మిషన్ డైరెక్టర్, ఏపీటీడీసీఎల్, అస్సాం), సర్సింగ్ ఎంగ్టి (ఛైర్మన్, డొరోతి వాలంటరీ అసోసియేషన్) ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. దేశాల మధ్య సాంస్కృతిక, దౌత్య సంబంధాలను బలపరచడమే ఐసీసీడీఆర్ ధ్యేయమని ఆ సంస్థ సెక్రటరీ జనరల్, అంబాసిడర్ డా. శ్రీనివాస్ ఏలూరి పేర్కొన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ అవార్డులను ఈ సందర్భంగా అందజేశారు.



## పారిశ్రామికవేత్తలతో
# కమిషనర్ సమావేశం

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 24: బొల్లారం మున్సిపల్ పరిధిలోని సాయిబాబా మందిరం ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు మున్సిపల్ కమిషనర్ కిషన్ అధ్యక్షతన పారిశ్రామికవేత్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... పరిశ్రమల ఏజమాన్యం వెంటనే ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆస్తి పన్నులు కూడా బకాయిలు లేకుండా జరిమానాకు గురికాకుండా తక్షణమే చెల్లించాలని తద్వారా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 70 శాతం నిధులు పారిశ్రామిక వాడకే వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మరో 15 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని త్వరలో ఈ నిధులు మంజూరు చేయించి మిగిలిన అభివృద్ధి పనులను సైతం సకాలంలో పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు మున్సిపల్ అధికారులు సూచించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాల సంపూర్ణ సహకారం అందించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములమవుతామన్నారు. అనంతరం అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాయుడు బొల్లారం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల యజమానులు అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి ఆర్ఓ నర్సింలు వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ నుండి అతి భారీ వర్షా లు కురవనున్న నేపధ్యంలో
# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

* **వర్షా ల కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్ళరాదు**
* **జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(భారత శక్తి): రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తాజా వాతావరణ నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ తీర ఆంధ్రప్రదేశ్ మరియు రాయలసీమ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్షాల ప్రభావం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, గుంటూరు, బాపట్ల, కొణసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వర్షాల సమయంలో నీట మునిగిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు మరియు చెరువులు, జలాశయాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రానున్న అక్టోబర్ 27 నుండి 29 వరకు కొన్నిచోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యవసరమైనపుడు తప్ప బయటకు వెళ్లవద్దని, వర్షాల సమయంలో పిల్లలను నీటి ప్రవాహాల దగ్గర ఆడనివ్వరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 35-45 కిలోమీటర్ల వరకు, గాలివానల సమయంలో 55 కిలోమీటర్ల వరకు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. వర్షాల ప్రభావంతో రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా మరియు రవాణా వ్యవస్థల్లో అంతరాయాలు కలగవచ్చని, అందుకుగాను అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ప్రమాద పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 0877 2236007 ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గంటకు నివేదికలు సమర్పించాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు మరియు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోచారంలో అడ్డుగోడ తొలగించిన హైడ్రా

* **సంబరాలు చేసుకున్న ప్లాట్ యజమానులు**
* **సామాన్యుడి "ప్లాట్" స్వాతంత్రయంగా సంబరాలు**

హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి): సామాన్యుడి ప్లాట్ స్వాతంత్రయం ఇది. 8 ఏళ్ల పోరాట ఫలితం. హైడ్రా సాకారం చేసింది. ప్లాట్లకు చుట్టూ నిర్మించిన ప్రహరీని శుక్రవారం హైడ్రా కూల్చేయడంతో వారి ఆనందానికి హద్దులు లేవు. తమ ప్లాట్లను నేరుగా చూసే అవకాశం లభించిందని సంబరాలు చేసుకున్నారు. స్వాంత్రంత్యం సిద్ధించాక సంబరాలను తలపించాయి వారి వేడుకలు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలోని భవానీ నగర్ లే ఔట్ ప్లాట్ యజమానుల సంబరాలకు సంబంధించిన వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. ప్రతాప్ సింగారం గ్రామంలోని సర్వే నంబరు 315, 316, 317లలో 27 ఎకరాల పరిధిలో లే ఔట్ వేశారు. దాదాపు 400ల ప్లాట్లతో 1978లో వేసి ఈ లేఔట్ కి గ్రామపంచాయతీ అనుతి ఉంది. తర్వాత మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చింది. ఆరుగురికి చెందిన ఈ 27 ఎకరాలలో భాగస్వామిగా ఉన్న మలిపెద్ది బుచ్చిరెడ్డికి జీపీఏ ఇవ్వడంతో ఈ లేఔట్ వేశారు. మొత్తం 27 ఎకరాల లేఔట్‌లో మలిపెద్ది జనార్దన్‌రెడ్డికి చెందిన 6.14 ఎకరాల భూమి కూడా ఉంది. మిగతా ఎక్కడా సమస్య రాలేదు..మలిపెద్ది జనార్ధన్ రెడ్డి కుమారు మలిపెద్ది మధుసూధన్ రెడ్డి ధరణిలో దరఖాస్తు చేసుకుని వ్యవసాయ భూమిగా పాసుబుక్ సృష్టించాడు. రైతు బందు పథకం డబ్బులు కూడా తీసుకోవడం



ప్రారంభించాడు. అక్కడితో ఆగకుండా ప్రహరీ నిర్మించాడు. ఈ 6.14 ఎకరాల పరిధిలోని 88 ప్లాట్లకు చెందిన వారు అభ్యంతరాలు చెప్పారు. 27 ఎకరాల లే ఔట్‌లో 6.14 ఎకరాల వ్యవసాయ భూమి ఎక్కడి నుంచి వచ్చిందని స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు.. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో రైతుబందు రద్దయ్యింది కాని వారి కష్టాలు తీరలేదు. 8 ఏళ్లుగా ప్లాట్ల కోసం పోరాడుతున్నారు.

* **ప్రహరీనీ కూల్చిన హైడ్రా..**

6.18 ఎకరాల చుట్టూ 2017 18లో మలిపెద్ది మధుసూధన్ రెడ్డి ప్రహరీ నిర్మించి, ఎవరినీ లోపలకు అనుమతించడంలేదని భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ ప్లాట్లలోకి వెళ్లడానికి వీలు లేకుండా రహదారులను ప్రహరీతో బ్లాక్ చేశారంటూ వాపోయారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు. మొత్తం 27 ఎకరాల పరిధిలో లే ఔట్ ఉన్నట్టు నిర్ధారించుకున్నారు. ప్రహరీ నిర్మాణానికి ఎలాంటి మున్సిపల్, గ్రామపంచాయతీ అనుమతులు లేవని విచారణలో తేలింది. ప్లాట్లలోకి వెళ్లే రహదారులకు ఆటంకం కలిగించినట్టు నిర్ధారించుకున్నారు. అలాగే మలిపెద్ది మధుసూధన్‌రెడ్డితో పాటు ప్లాట్ల యజమానులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో హైడ్రా సమావేశం ఏర్పాటు చేశారు. ఇరుపక్షాల వాదనలు విని...ప్లాట్ యజమానులకు న్యాయం చేశారు. ఇందులో ప్లాట్లు కొన్నవారంతా సామాన్యులే. 8 ఏళ్లుగా పోరాడుతున్నామని.. హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో ఈ సమస్య పరిష్కారం అయ్యిందని వారంతా సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వానికి, హైడ్రాకు అనుకూలంగా నినాదాలు చేశారు. లే ఔట్ ప్రకారం వారి ప్లాట్లను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపి.. మాకు స్వాంతంత్రయం వచ్చినట్టుందని సంబరపడ్డారు.

## పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా భైంసా, ముధోల్ పోలీస్ స్టేషన్ల ఆవరణలో
# ఘనంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (భారత శక్తి): సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా సేవలపై విద్యార్థులకు అవగాహన, పోలీసుల పనితీరు, సాంకేతిక పరికరాల పరిచయంతో విద్యార్థుల్లో ఉత్సాహం నింపామని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తెలిపారు. పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు భైంసా పట్టణ పోలీస్ స్టేషన్, ముధోల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భైంసా పట్టణంలోని వేదం పాఠశాల విద్యార్థినీ-విద్యార్థులు, ముధోల్ లోని KGBV విద్యార్థినిలు పాల్గొన్నారు. వారికి పోలీసులు వినియోగించే *ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, సైబర్ నేరాల గురించి, గంజాయి వాడకం పై కలిగే అనర్థాలు, పోలీసు విధులు, షీ టీమ్, భరోసా, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లో పని చేసే ప్రతి సిబ్బంది విధులు, బాధితులు పోలీస్ స్టేషన్‌కు ఎలా ఫిర్యాదు ఇవ్వాలి, ఆ ఫిర్యాదు తర్వాత ఏ శాఖ ఎలా విచారణ జరుపుతుందన్న అంశాలను విద్యార్థులకు వివరించారు. కొన్ని పరికరాల పనితీరును ప్రాక్టికల్‌గా చూపించారు. డయల్ 100 విధానం గురించి, బాధితులు కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారన్న



విషయాలను కూడా క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఆయుధాల వినియోగం ప్రదర్శించారు. ఈ సందర్భంగా భైంసా లో ఇన్స్పెక్టర్ గోపినాథ్, ముధోల్ లో ఇన్స్పెక్టర్ మల్లేష్, ఆర్ ఐ రమేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది కలిసి, విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు భద్రతా నిబంధనలు, సైబర్ నేరాల అవగాహన అంశాలను వివరిస్తూ మార్గదర్శనం చేశారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలు ఏకే47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9mm పిస్టల్ అలాగే బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ కిట్లు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిరోధక పరికరాలు, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్ తదితర స్టాళ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల రక్షణకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు, డయల్ 100, సైబర్ నేరం ఫిర్యాదు నంబర్ 1930 వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఇన్స్పెక్టర్ గోపినాథ్, ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, ఆర్ ఐ రమేష్, ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, ఏఆర్ సిబ్బంది, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నమ్మలేకపోతున్నాను... అబుదాబిలో హిందూ ఆలయాన్ని చూసి ముగ్ధుడైన సీఎం

అమరావతి, అక్టోబర్ 24 (భారత శక్తి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుతం యూఏఈలో మూడు రోజుల పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన అబుదాబిలోని బోచాసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ హిందూ మందిరాన్ని సందర్శించారు. ఆలయ సందర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇది తన జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవాలలో ఒకటి అని అభివర్ణించారు. ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్రహ్మవిహారిదాస్ స్వామి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశిష్టతలను, అద్భుతమైన శిల్పకళను, ఆధునిక ఆవిష్కరణలను, ఐక్యత సందేశాన్ని ఆయనకు వివరించారు. ఆలయంలోని సుందరమైన, సున్నితమైన కళానైపుణ్యాన్ని చూసి ముగ్ధుడైన చంద్రబాబు, దీనిని "ఒక నిజమైన అద్భుతం" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో తిరుపతిలోని శ్రీనివాసపద్మావతి సన్నిధి వద్ద విగ్రహ నిర్మాణం పర్యవేక్షించిన ఒక దక్షిణాది వలంటీర్‌ను అబుదాబి ఆలయంలో కలిసి ఆయన సేవలను అభినందించారు. ఆలయ ప్రాంగణమంతా కలియదిరిగిన చంద్రబాబు, దాని నిర్మాణ శైలి, వైభవాన్ని చూసి ఎంతగానో ప్రశంసించారు. ఆలయాన్ని పూర్తిస్థాయిలో చూడటం ఇదే మొదటిసారని ఆయన తెలిపారు. యువతకు ఇలాంటి నిర్మాణాలు ఎంతో అవసరమని పేర్కొంటూ, "మన సంస్కృతీ విలువలను యువతకు అర్థమయ్యే రీతిలో చెప్పాలి. ఈ ఆలయం ఆ పని చేస్తోంది" అని ఆయన అన్నారు. చారిత్రకమైన ఈ సాంస్కృతిక సౌధం నిర్మాణానికి యూఏఈ నాయకత్వం అందించిన బలమైన మద్దతును కూడా ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా, దక్షిణాదికి చెందిన ఒక భక్తుడు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ, "నేను వందకు పైగా సార్లు ఇక్కడికి వచ్చాను. ఇది కేవలం ప్రార్థనా స్థలం కాదు, ఇది నా ఇల్లు. మన మూలాలు, సంస్కృతి ఇక్కడ సజీవంగా ఉన్నాయనడానికి ఇదొక గుర్తు" అని తన ఆనందాన్ని పంచుకున్నారు. ఆలయ సౌందర్యాన్ని చూసి అబ్బురపడిన చంద్రబాబు, "నా జీవితంలో ఎన్నో విజయగాథలు చూశాను. కానీ ఇది ఒక ప్రత్యేకమైన విజయం. కేవలం ఐదేళ్లలో మీరు చరిత్రలో నిలిచిపోయే, ఒక వారసత్వంగా మిగిలిపోయే అద్భుతాన్ని సాధించారు. ఇక్కడ నేను చూసింది నిజంగా నమ్మశక్యంగా లేదు" అని తన ముగింపు వ్యాఖ్యలలో పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు...
## బరిలో 58 మంది అభ్యర్థులు

హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు కలిపి మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా, 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంతమంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే మొదటిసారి. గతంలో 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది, 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది పోటీ చేశారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతో పాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలో ఉన్నారు.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు...
## ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని భారత డాక్టర్లు

అమెరికా, అక్టోబర్ 24 : అమెరికాలో నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఇచ్చే H1B వీసా ఫీజును కొత్త దరఖాస్తుదారులకు లక్ష డాలర్లకు (సుమారు రూ. 83 లక్షలు) పెంచాలన్న ట్రంప్ సర్కార్ ప్రతిపాదన అక్కడి భారత వైద్యుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న వేలాది మంది వైద్యులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. అయితే, ఇప్పటికే జారీ చేసిన వీసాలకు ఈ పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో ప్రస్తుతానికి కొంత ఉపశమనం లభించినా, భవిష్యత్తులో భారత వైద్యుల రాకపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని అర్కాన్సాస్ రాష్ట్రంలో బేట్స్‌విల్లే అనే చిన్న పట్టణంలో డాక్టర్ మహేశ్ అనంత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. చుట్టుపక్కల కొన్ని గంటల ప్రయాణం వరకు మరో పెద్ద వైద్య సదుపాయం లేకపోవడంతో, ఆ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఆయనపైనే ఆధారపడతారు. "ప్రజలు ప్రతి చిన్న విషయానికీ మా వద్దకే వస్తారు. ఇక్కడ మేమే వారికి ఆధారం" అని మద్రాస్ మెడికల్ కాలేజీ గోల్డ్ మెడలిస్ట్ అయిన డాక్టర్ అనంత తెలిపారు. ఆయన లాంటి వేలాది మంది భారతీయ వైద్యులు అమెరికాలోని మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తూ అక్కడి ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అమెరికాలో వైద్య సేవలు అందిస్తున్న వారిలో 25% విదేశాల్లో శిక్షణ పొందినవారే. వీరిలో 64% మంది అమెరికన్ గ్రాడ్యుయేట్లు పనిచేయడానికి ఇష్టపడని గ్రామీణ ప్రాంతాల్లోనే సేవలందిస్తున్నారు. వీరిలో చాలామంది H1B వీసాలపై పనిచేస్తూ గ్రీన్ కార్డు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, వీసా ఫీజుల పెంపు ప్రతిపాదన దాదాపు 50,000 మంది భారత వైద్యులను ఆందోళనలకు గురిచేసింది. ఈ ప్రతిపాదనపై తీవ్ర వ్యతిరేకత రావడంతో, "వైద్యులు, మెడికల్ రెసిడెంట్లు వంటి వారికి మినహాయింపులు ఉండవచ్చు" అని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటికే వీసా ఉన్నవారికి ఈ నిబంధన వర్తించదని అధికారులు ప్రకటించినా, భవిష్యత్తులో కొత్తగా వైద్యులను నియమించుకునే గ్రామీణ ఆసుపత్రులపై ఇది పెను భారం మోపుతుందని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (AMA) ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ ఫీజు పెంపు గ్రామీణ ఆసుపత్రులను దెబ్బతీస్తుందని ఆరోగ్య సంస్థలు మాతో చెబుతున్నాయి" అని AMA అధ్యక్షుడు, భారత సంతతికి చెందిన డాక్టర్ బాబీ ముక్కామల అన్నారు. అమెరికాలోని ప్రతి ఐదుగురు వలస వైద్యుల్లో ఒకరు భారతీయుడే కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ రాకేశ్ కనిపాకం, అలబామాలోని మారుమూల ప్రాంతాల్లో కిడ్నీ రోగులకు చికిత్స అందించడానికి ప్రతి వారం వందల మైళ్లు ప్రయాణిస్తుంటారు. ఆయన వంటి ఎందరో వైద్యుల సేవలకు ఈ కొత్త నిబంధనలు ఆటంకం కలిగించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2034 నాటికి అమెరికాలో 1,24,000 మంది వైద్యుల కొరత ఏర్పడుతుందని అంచనా. ఇలాంటి సమయంలో విదేశీ వైద్యులను నిరుత్సాహపరిచేలా ఫీజులు పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ మరింత క్లిష్టంగా మారుతుందని వైద్య వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఫీజు పెంపు నుంచి వైద్య నిపుణులకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని AMA డిమాండ్ చేస్తోంది.

## రేవంత్ రెడ్డిని
## తన పెళ్లికి ఆహ్వానించిన నారా రోహిత్

హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి) : టాలీవుడ్ హీరో నారా రోహిత్ తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. నటి శిరీష లేళ్లతో ఆయన ఏడడుగులు వేయనున్నారు. అక్టోబర్ 30న హైదరాబాద్‌లో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ నేపథ్యంలో పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న రోహిత్.. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన వివాహానికి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివాహ వేడుకలను నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 25న హల్దీ, 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం, 28న మెహందీ వేడుకలు జరగనున్నాయి. ఇక అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు సమాచారం. 'ప్రతినిధి-2' సినిమా షూటింగ్ సమయంలో రోహిత్, శిరీష మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో వీరి నిశ్చితార్థం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే, ఆ తర్వాత కొద్ది కాలానికే రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో పెళ్లి వాయిదా పడింది. దాదాపు ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి తేదీ ఖరారు కావడంతో నారా కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. రోహిత్ స్వయంగా రాజకీయ, సినీ ప్రముఖులను కలిసి శుభలేఖలు అందిస్తూ పెళ్లికి ఆహ్వానిస్తున్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదం..
## మృతదేహాలకు ప్రమాదస్థలి వద్దే డీఎన్ఏ, పోస్టుమార్టం టెస్టులు

హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి) : కర్నూలు సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా, మృతదేహాలను వెలికితీశారు. అయితే, మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో, ఘటనా స్థలంలోనే వైద్య బృందాలు పోస్టుమార్టంతో పాటు డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలను సేకరిస్తున్నాయి. డీఎన్ఏ రిపోర్టులు వచ్చిన తర్వాత, వాటి ఆధారంగా మృతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బంధువులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ ప్రమాదంలో గాయపడిన వారి గురించి కూడా సూపరింటెండెంట్ వివరాలు తెలిపారు. మొత్తం 12 మందికి ఆసుపత్రిలో వైద్యం అందించగా, స్వల్ప గాయాలైన 8 మందికి ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. వీరిలో ఒకరికి తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని, మిగిలిన ముగ్గురి పరిస్థితి మెరుగ్గానే ఉందని ఆయన వివరించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## కర్నూలు బస్సు ప్రమాదంపై
## ప్రధాని మోదీ విచారం.. పరిహారం ప్రకటన

ఢిల్లీ, అక్టోబర్ 24 (భారత శక్తి) : ఏపీలోని కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు వోల్వో బస్సులో మంటలు చెలరేగి 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించారు. సుమారు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వోల్వో బస్సు, కర్నూలు జిల్లా కల్లూరు మండలం ఉల్లిందకొండ సమీపంలో ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. ఈ దుర్ఘటనలో 20 మంది అగ్నికి ఆహుతయ్యారు. అప్రమత్తమైన సుమారు 19 మంది ప్రయాణికులు బస్సు అత్యవసర ద్వారం పగలగొట్టుకుని బయటపడటంతో స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "కర్నూలు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరం. ఈ కష్ట సమయంలో బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఎక్స్ వేదికగా పేర్కొంది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా
## : కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు


హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఆకాంక్షిస్తే, వారి కోరిక మేరకు తాను తప్పకుండా రాజకీయ పార్టీని స్థాపిస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తాను చేపట్టనున్న 'జాగృతి జనం బాట' యాత్రకు ముందు ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. నిన్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొనసాగుతుందని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యావంతులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు. యాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. మరోవైపు, రాష్ట్రంలో గ్రూప్ 1 నియామకాలపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా నియామకాలు చేపట్టడం వల్ల తెలంగాణ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కు గురువారం లేఖ రాసినట్లు వెల్లడించారు. అదేవిధంగా, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ (వీవోఏ)ల హక్కుల కోసం తాను పోరాడతానని కవిత భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వీవోఏల సంఘం నిర్వహించిన మహాధర్నాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వీవోఏల వేతనాన్ని రూ.26 వేలకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వారి హక్కుల సాధన కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు.

## తెలంగాణలో చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లుల విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి): చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 3,610 మంది చిన్న కాంట్రాక్టర్లకు రూ.94.77 కోట్ల బిల్లులు చెల్లించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి ఈ సందర్భంగా చిన్న కాంట్రాక్టర్లంతా ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులు కూడా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బిల్లుల చెల్లింపుతో ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు తెలిపారు.

## ఈసీఐ మార్గదర్శకాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

* **ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్**



హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి): భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు డిఆర్సీ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణతో పాటు ఎన్నికల సామాగ్రి భద్రపరిచేందుకు, లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన డిఆర్సీ (డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్) సెంటర్, స్ట్రాంగ్‌రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకుడు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్‌లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఎన్నికల అధికారులు సిద్ధం చేసిన లే అవుట్ పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఈవీఎంల నిల్వ, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై డిఈఓ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇంకెంతమంది అమాయకుల ప్రాణాలు తీస్తారు..?

- భారత శక్తి హెచ్చరిస్తూనే ఉంది..
- ప్రైవేట్ ట్రావెల్స్ పై కథనాలను ప్రచురిస్తూనే ఉంది..
- ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై ధ్వజమెత్తుతూనే ఉంది..
- ఆర్టిఏ ను సంస్కరించాలని ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నాం..
- అధికారుల తప్పిదాలతో అమాయకులు ప్రాణాలు కోల్పోతూ ఉన్నారు..
- ఇప్పుడు కర్నూల్ ఘటనతోనైనా కళ్ళు తెరవండి..
- కావేరి లాంటి సర్వీసెస్ లను నియంత్రించండి..
- అధికారులారా లంచాలకు బానిసలు కాకండి మీకు కూడా ఒక కుటుంబం ఉంది..
- ప్రభుత్వ పెద్దలు నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తే సరిపోదు..
- ఓట్లేసి గెలిపించినందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి..
- ప్రజల మానప్రాణాలను సంరక్షించాలి..
- అవినీతి అధికారులను అదుపులో పెట్టాలి..
- ఇప్పటికైనా ప్రైవేట్ ట్రావెల్స్కు కొమ్ము కాయకుండా వారిని కట్టడి చేసే ప్రయత్నం చేయండి..
- లేకపోతే ప్రైవేట్ ట్రావెల్స్ ని రోడ్లమీద తిరగనివ్వం..
- తీవ్రంగా హెచ్చరిస్తున్న

**కన్నవారిని కలుసుకోవాలనో.. వేడుకలకు హాజరవ్వాలనో.. దివ్యమైన పుణ్యక్షేత్రాలను దర్శించుకుని పునీతం అవ్వాలనో ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు.. రేపు తెల్లారి తాము అనుభవించబోయే ఆనంద క్షణాలను నెమరు వేసుకుంటూ బస్సులో సాగిలపడతారు.. కానీ తమ ప్రయాణం ముగియకుండానే మధ్యలోనే ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. ఇది ఇప్పుడు కొత్తగా జరుగుతున్నది కాదు ఎన్నో సందర్భాల్లో చూసాం బస్సులు ప్రమాదాలకు గురై చనిపోతున్న సంఘటనలు అనేక అనేకం చూస్తూనే ఉన్నాం.. దీనికి కారణం ఎవరు..? అధిక లాభాలను ఆశించే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం.. వీరికి అడ్డగోలుగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు.. ఆ అధికారులకు అభయమిస్తున్న రాజకీయ నాయకులు ప్రభుత్వం పెద్దలు.. వీరందరి పాపాలే ఈరోజు అమాయకుల ప్రాణాలను హరించి వేస్తున్నాయి.. భారత శక్తి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంది.. ప్రైవేట్ ట్రావెల్స్ దుర్మార్గాలను అధికారుల అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది.. కానీ ప్రయోజనం కనిపించడం లేదు.. ఈ తీరు మారకపోతే భవిష్యత్తులో కర్నూలు లాంటి దుర్ఘటనలు మరిన్ని జరిగే ప్రమాదం ఉంది..**






**(స్పెషల్ కరస్పాండెంట్)**

**హైదరాబాద్, అక్టోబర్ 24 (భారత శక్తి) :** ప్రమాదాలు జరుగుతాయని భారత శక్తి హెచ్చరిస్తూనే ఉన్నది.. ఇప్పుడు కర్నూలులో మరో దుర్ఘటన జరిగింది.. అమాయకులైన 20 మందికి పైగా ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. వారి శరీరాలు అగ్నికి ఆహుతై మాంసపు ముద్దలా మిగిలిపోయారు.. మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. అందులో ఎవరు బ్రతుకుతారు ఎవరు వికలాంగులవుతారు ఎవరు చనిపోతారో తెలియని పరిస్థితి.. కావేరి ట్రావెల్స్ బస్సు హైదరాబాదు నుంచి బెంగళూరు వెళుతుండగా కర్నూలులో ఘోరమైన అగ్ని ప్రమాదానికి గురైంది.. ఈ విషయం తెలిసిన అందరూ కూడా కన్నీరు మున్నీరవుతున్నారు.. సంఘటన జరిగిన తరువాత ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అలాగే ప్రధానమంత్రి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. అలాగే కొంత ఎక్స్ గ్రేషియా కూడా ప్రకటించడం జరిగింది.. అయితే ఆ ప్రగాఢ సానుభూతి ఎక్స్ గ్రేషియా వల్ల పోయిన ప్రాణాలు తిరిగి వస్తాయా..? ఎప్పుడైతే ప్రభుత్వాలు కంటి తుడుపు చర్యలకు పాల్పడతాయో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతూనే ఉంటాయి..

హైదరాబాదు నుంచి బెంగుళూరుకు ఒక ప్రైవేటు బస్సు బయలుదేరితే అది గమ్యస్థానం చేరేంతవరకు నాలుగు గంటల భద్రత చర్యలు తీసుకోవాలి. ఇది రూలు.. కానీ ఇలాంటి చర్యలు ఎప్పుడైనా తీసుకుంటున్నారా..? తీసుకున్న దాఖలాలు ఏమైనా ఉన్నాయా..? లేవు అన్నది నిర్మిదాంశం..మరి ఎందుకు ఇలా జరుగుతోంది..? సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారు..? లంచాలకు మరిగి తమ విధులకు పంగనామం పెడుతున్నారు.. ఇది దుర్మార్గమైన చర్య.. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యానికి తమ వంతుగా సహకరిస్తున్నారు.. అమాయకుల ప్రాణాలను తీస్తూ ఉన్నారు.. సార్ మీకు కూడా కుటుంబాలు ఉన్నాయి.. మరణించిన వారి కుటుంబాల ఉసురు మీకు కచ్చితంగా తగులుతుంది.. మీ కుటుంబ సభ్యులు కూడా ఏదైనా ప్రమాదంలో ఇరుక్కుంటే అప్పుడు మీకు అర్థమవుతుంది.. అదేవిధంగా కేవలం అధిక లాభాల కోసం బస్సులు నడుపుతున్న యాజమాన్యాలు కూడా ఏదో ఒక రోజు అనుభవించక తప్పదు అని మేధావులు హెచ్చరిస్తున్నారు..

దారుణం ఏమిటంటే ఒకే పర్మిట్ మీద మూడు నాలుగు బస్సులు నడుపుతూ ఉన్నారు.. అసలు కొందరు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు తమ బస్సు పర్మిట్లను రెన్యువల్ చేయడం లేదు.. బస్సులను సరైన కండిషన్లో పెట్టడం లేదు.. నాలుగు గంటల భద్రతా చర్యలను ఇటు ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు కానీ ప్రభుత్వ అధికారులు కానీ పాటించడం లేదు..

ఇది నేరపూరిత చర్య కిందకు వస్తుంది.. సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు ప్రయాణం కొనసాగించే ముందు పూర్తిగా చెక్ అప్ చేయాలి. ఆ బస్సు కు తగిన పర్మిట్లు ఉన్నాయా లేదా చూడాలి.. బస్సు కండిషన్ సక్రమంగా ఉందా లేదా చూసుకోవాలి. అప్పుడే బస్సు కదలటానికి అనుమతి ఇవ్వాలి... కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎందుకంటే వారికి లంచాలు అందుతున్నాయి.. అందుకే చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు..

ఇక బస్సు బయలుదేరాక కర్నూలు లాంటి పట్టణంలో మరొక్కసారి చెకింగ్ చేపట్టాలి. అదేవిధంగా మరొక పట్టణంలో అంటే దారిలో ఎదురయ్యే మరో పట్టణంలో మరొకసారి చెకింగ్ చెయ్యాలి.. ఇక బస్సు గమ్యస్థానం చేరుకునే ముందు మరొక చోట కూడా అధికారులు ఆ బస్సును పూర్తిగా చెక్ చేసిన తర్వాతే గమ్యస్థానమైన నగరంలోకి అనుమతించాలి... మరి ఈ విధి విధానాలను ఎవరు పాటిస్తున్నారు..? మరి వీరందరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? ప్రభుత్వం పోలీసులు ఏమి చేస్తున్నారు..? వారు కూడా లంచాల మత్తులో జోగుతున్నారన్నది యదార్థం..




అందుకే ఎలాంటి చర్యలు గైకొనబడడం లేదు. అసలు ఈ ప్రైవేట్ ట్రావెల్స్ అన్నవి ప్రభుత్వ పెద్దలకు చెందినవో, లేక ప్రముఖ రాజకీయ నాయకులకు సంబంధించినవి కావటం వలన వీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు.. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను కూడా చెల్లించడం లేదు. ఎలాంటి భద్రత ప్రమాణాలను పాటించడం లేదు.. ఇష్టారించిన లంచాలను వెదజల్లటం తమ పనులు చేసుకోవడం ఇదే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం అజెండా..

వారికి డబ్బులు కావాలి కానీ అమాయకుల ప్రాణాలు అంటే లెక్కలేదు.. ఎవరు ఎలా పోతే మాకేంటి మాకు డబ్బులు వస్తున్నాయా లేదా అన్నదే వారు చూస్తున్నారు.. ఇక పండుగల రోజుల్లో అయితే మేము ఇంతకు ముందే చెప్పినట్లు ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ అంతా ఇంత కాదు.. డబ్బులు పోతే సంపాదించుకోవచ్చు కానీ ప్రాణాలే పోతే..? ఇప్పుడు అదే జరుగుతోంది.. ఎన్నెన్ని దుర్ఘటనలు జరుగుతున్నా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యంలో గాని ప్రభుత్వ అధికారుల్లో గానీ ప్రభుత్వ పెద్దల్లో గాని చివరికి మంత్రులు ముఖ్యమంత్రులుగాని ఎలాంటి మార్పు రావడం లేదు.. ఓట్లేసి గెలిపించిన అమాయకుల ప్రాణాలకు రక్షణ కల్పించే ఉద్దేశం వీళ్ళకి అసలు లేదనిపిస్తోంది.. ఎవడికి వాడు అక్రమ సంపాదనపై దృష్టి పెడుతున్నాడు తప్ప ఎదుటివారి బాగోగుల గురించి ఆలోచించే నాథుడు లేకపోవడం దురదృష్టకరం..

నెత్తి నోరు కొట్టుకొని చెబుతున్నాం కథనాలను ప్రచురిస్తున్నాం.. అయినా ఇసుమంతైన ఈ ప్రభుత్వాలకు సిగ్గు రావటం లేదు.. అధికారులకు కనువిప్పు కలగడం లేదు.. ఇప్పుడు కర్నూలులో జరిగిన కావేరి బస్ ప్రమాదాన్ని చూస్తే ఈ బస్సుకి ఇప్పటివరకు ఇన్సూరెన్స్ లేదు అన్నది తెలుస్తోంది.. మరి ఆ బస్సు ప్రయాణానికి అధికారులు ఏ విధంగా అనుమతి ఇచ్చారు..? లంచాలు తీసుకొని హ్యాపీగా దుప్పటి కప్పుకొని నిద్రపోతున్నారు.. కానీ ఆ బస్సులో ప్రయాణిస్తున్న అమాయకులు ప్రాణాలు కోల్పోయారు దీనికి మీరు బాధ్యులు కారా..? మీ విధులను కఠినంగా నిర్వహిస్తే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం తలవంచుతుంది కదా.. వాళ్ళు ఇచ్చే డబ్బులకు ఆశపడి మీరు వారికి లొంగిపోతున్నారు కాబట్టే వారు రెచ్చిపోతున్నారు.. వారు విదిల్చే ఎంగిలి మెతుకుల కోసం ఆశపడుతున్న మీరు మనుషులేనా..? దయచేసి ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకోండి..

అలాగే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు కూడా ఆలోచించాలి ఈ విధంగా కక్కుర్తి పడి అడ్డదారిలో డబ్బులు సంపాదించి ఏమి చేస్తారు..? ప్రాణాలు కోల్పోయిన అమాయక కుటుంబాలు రోదిస్తూ మీకు శాపనార్థాలు పెడుతూ ఉంటారు ఆ శాపాలు మీకు మీ కుటుంబాలకు తగలవా..? ఒక్కసారి ఆలోచించండి ప్లీజ్..

అలాగే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రభుత్వ పెద్దలు ప్రతిపక్షాలు రాజకీయ నాయకులు మీరు కూడా ఆలోచించండి.. నిజానికి మీరంతా సక్రమంగా ఉంటే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయి.. దయచేసి ఆలోచించండి.. మరోసారి కర్నూలులో జరిగిన కావేరి బస్సు ప్రమాదం లాంటి సంఘటనలు జరగకుండా చూడండి..




# పార్కు స్థలాన్ని ప్లాట్లుగా మార్చి కబ్జా

*** ఆక్రమణలను తొలగించిన హైడ్రా**

*** 2వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా**

హైదరాబాద్, అక్టోబరు 24 (భారత శక్తి): పార్కును కబ్జా చేసి.. బై నంబర్లు సృష్టించి సొంతం చేసుకునే ప్రయత్నాలకు హైడ్రా చెక్ పెట్టింది. కొండాపూర్ లాంటి ఖరీదైన ప్రాంతంలో ఏకంగా 2000 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా శుక్రవారం కాపాడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని రాఘవేంద్ర కాలనీలో పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 2 వేల గజాలను లే ఔట్ లో చూపించారు. పార్కు స్థలం ఖాళీగా కనిపించడంతో అక్కడ కొంతమంది కబ్జాకు ప్రయత్నించారు. బై నంబర్లు సృష్టించి 10 ప్లాట్లు చేసేశారు. ప్రతి ప్లాట్ లో ఒక షెడ్డు వేశారు. ఈ విషయమై రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధుల నుంచి హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించారు. పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలంగా నిర్ధారించారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను శుక్రవారం తొలగించారు. ఆ వెంటనే ఫెన్సింగ్ వేసి పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటుచేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పార్కు స్థలం విలువ దాదాపు రూ. 30 కోట్ల వరకూ ఉంటుందని పేర్కొన్నారు.






*** హైకోర్టు ఆర్డర్‌తో ఆగిన అనుమతులు..**

200ల గజాల చొప్పున 10 ప్లాట్లుగా బై నంబర్లు సృష్టించి కబ్జా చేయడమే కాకుండా.. వాటిని రెగ్యులరైజ్ కూడా చేసుకున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు కూడా మంజూరయ్యాయి. ఇంతలో హైకోర్టు ఆదేశాలతో భవన నిర్మాణ అనుమతులను జీహెచ్ఎంసీ వెనక్కి తీసుకుంది. అలాగే రెగ్యులరైజేషన్‌ను కూడా రద్దు చేసింది.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.